పంచబాణకల్ప

సువర్ణ మిశ్రమము, నిస్సత్తువ, నరముల బలహీనత, రక్త,బ్లడ్ ప్రెషర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని జాడ్యములను హరించును. రక్తపుష్టిని,గుండెకు బలమును యిచ్చును. మూత్ర రోగములను హరించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారు కావబడినది.

20 రోజుల మందు 40 పొట్లములు రు. 15-0-0 వి. పి 1-0-0

ఆయుర్వేద ఇంజక్షన్లు, ఔషధములు దొరకును. కేటలాగు ఉచితము.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ-2 (ఫోన్ నెం: 818)

Regd. No. H-634 200713 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు : కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad

ప్రెసిడెంట్
వెజిటబుల్ హేరాయిల్, స్నో టాల్కంపౌడర్
బాలామంబిక
-సావిత్రి...
RATHOD TRADING CO., MADRAS!

సంపుటి 3 హైదరాబాద్, శనివారం 21-6-1958 సంచిక 334

చేస్తామన్నారే కాని నిజంగా రాజీనామా చేయలేదట

—(o)—

చెన్నారెడ్డి ప్రభృతుల చర్యపై శ్రీ సాదిక్ అలీ వివరణ

హైదరాబాద్, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ కార్యవర్గం నుంచి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు నిజంగా రాజీనామా చేయలేదని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు పరిశీలిస్తున్న అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పేర్కొన్నారు.

సంతకంచేసిన రాజీనామా పత్రంతో పాటు, ఏయే కారణాలవల్ల తాము రాజీనామా చేయదలచారో వివరిస్తూ ఎ.ఐ.సి.సి కి మరొకలేఖ పంపించారనీ, ఎ.ఐ.సి.సి. సలహాను కూడా వారు అర్థించారనీ శ్రీ సాదిక్ అలీ అన్నారు.

పరిస్థితి ఏమిటో తెలుసుకొనటానికి తాను శ్రీ చెన్నారెడ్డిని కలిశానని, ఆయన చెప్పినదీ తనకు సబబుగానే కనిపించినదనీ శ్రీ సాదిక్ అలీ అన్నారు.

నిజంగా రాజీనామాలు చేయటం జరగలేదని, శ్రీ చెన్నారెడ్డి ఆయన సహచరులు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగానే ఉన్నారనీ, ఈ వ్యవహారంలో క్రమశిక్షణ ప్రసక్తికి అస్కారమే లేదనీ ఆయన అన్నారు.

ఆయన నగరంలో ఒక రోజు గడిపి తరువాత బెంగుళూరు వెడతారు.

హైదరాబాద్ రావటంలో తన ప్రధానోద్దేశం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలను గురించి ప్రదేశ్ కాంగ్రెస్ కార్య నిర్వాహకులతోను, ముఖ్య మంత్రితోను చర్చించటమేనని శ్రీ సాదిక్ అన్నారు. అయితే, శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు వారు ఎదుర్కొంటున్న కొన్ని ఇబ్బందులను తన దృష్టికి తెచ్చారనీ వాటిని తాను పరిశీలించవలసి వచ్చినదనీ శ్రీ సాదిక్ అన్నారు.

శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులు తమ లేఖను ఎవరికి సంధించారని ప్రశ్నించగా శ్రీ సాదిక్ జవాబు ఇవ్వలేదు. ఆ లేఖ కాంగ్రెసు అధ్యక్షునిపేర పంపబడినదా అని ప్రశ్నించగా, ఆయన "కావచ్చు" అని సమాధానమిచ్చారు

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నుంచి రాజీనామా చేసినామని చెన్నారెడ్డి ప్రభృతులు పత్రికలనుమ్మేటట్లుచేశారని విలేఖరులు అనగా, శ్రీ సాదిక్ అలీ ఇలా అన్నారు. వారు (చెన్నారెడ్డి ప్రభృతులు) చెప్పేదేమిటంటే తాము పి.సి.సి కార్యవర్గం నుంచి రాజీనామా చేసినట్లు పత్రికలకు ఎట్టి ప్రకటనా వారు విడుదల చేయలేదు పత్రికలు యీ విషయాన్ని మామూలు వర్గాల ద్వారా సంగ్రహించి ఉండవచ్చును.

కొంత మందికి ఏవో కొన్ని అన్యాయాలు జరిగినవని నన్నువింటుకుంటే బాటిని, పి.సి.సి స్థాయిలో గాని, ఎ.ఐ.సి.సి. స్థాయిలో గాని పరిశీలించక తప్పదని శ్రీ సాదిక్ అన్నారు.

ఏకారణం వల్లనైతే నేమి చెన్నారెడ్డి ప్రభృతులు పి.సి.సి కార్యవర్గం నుంచి రాజీనామా చేశారన్న భావం ప్రబలినదనీ, అది నిజం కాదనీ, వారికి ఈ విషయంలో ఏమి సలహా ఇవ్వాలన్నది అధిష్ఠాన వర్గానికి, వారికి సంబంధించిన విషయమనీ శ్రీ సాదిక్ అన్నారు.

శ్రీ సాదిక్ ఇంకా ఇలా అన్నారు: "మేము రాష్ట్ర కాంగ్రెస్ వాదులకు ఏర్పడిన విభేదాలను తొలగించటానికి కృషి చేస్తాం ఇందుకు ఒక పరిష్కార మార్గాన్ని కూడా ఆలోచించటం జరిగింది. అయితే, రాజీనామాలకు, చెన్నారెడ్డి ప్రభృతులు చేసిన ఫిర్యాదులకు సంబంధం లేదు. కాంగ్రెస్ సంస్థ రాష్ట్ర మంత్రి వర్గం ఎట్టి విభేదాలు లేకుండా కలిసి కట్టుగా పనిచేయగలిగేటట్లు చూడాలన్నదే మా అభిలాష."

కాంగ్రెస్ వాదులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని గురించి ప్రశ్నించగా, శ్రీ సాదిక్ అలీ ఇలా అన్నారు: "కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదించిన అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ శాసన సభ్యులు అందరూ శిరసా వహించవలసిందే. ఈ జాబితాలో లేని వ్యక్తి ఎవరైనా ఏకాంగ్రెస్ శాసన సభ్యుడైనా అభ్యర్థిగా ప్రతిపాదిస్తే, అతడ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లే భావించబడుతుంది ఈ విషయంలో పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన ముగ్గురు కాంగ్రెస్ శాసన సభ్యులకు పి.సి.సి. నుంచి నోటీసులు పంపినట్లు నాకు తెలియవచ్చినది. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా అభ్యర్థులుగా ప్రతిపాదింపబడిన లేదా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన కాంగ్రెస్ వాదులు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొనకపోతే, వారిపై కూడా క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుంది"

రాజ్యసభ ఎన్నికల సందర్భంగా శ్రీ గోతు లచ్చన్నగారికి జారీచేసిన సంజాయిషీ నోటీసు గురించి ప్రశ్నించి, ఆవిషయం ఇంకా పరిశీలనలో ఉన్నదనుక, దానినిగురించి మాటేమీచెప్పజాలనని శ్రీ సాదిక్ అన్నారు.

బొంబాయి నగరంలో తొలకరి వానలు

బొంబాయి, జూన్ 20

బొంబాయి నగరంలో నిన్న ధారాపాతంగా తొలకరి వానలు కురవటం, గత కొద్దివారాలుగా తీవ్ర వడగాడ్పులచే సతమతమైన నగరవాసులకు సంతోషం కలిగించినది

ఈసంవత్సరం మామూలుకన్న తొలకరివానలు 9 రోజులు ఆలస్యంగా ప్రారంభమైనవి. ఆ స్వాగతికి తమార్పణచెప్పుకొనటానికా అన్నట్లు నిన్న రాత్రి నుంచి గంటలు కొద్దీ ఎడతెరపిలేకుండా ధారాపాతంగా వర్షాలు కురిసినవి.

సికింద్రాబాద్-ద్రోణాచలం మధ్య రాత్రి రైళ్ళు రద్దు

హైదరాబాద్, జూన్ 20

వర్షఋతువు ప్రారంభమౌతున్నందున ముందు జాగ్రత్త చర్యగా, ద్రోణాచలం- సికింద్రాబాద్‌ల మధ్య జేటిరాత్రి నుంచి రాత్రి సమయంలో రైళ్ళ రాకపోకలు నిలిపివేయ బడినవి.

ఋతువుమారిన తరువాత మళ్ళీ తిరిగి రైళ్ళ రాకపోకలు ప్రారంభమౌతవి

రెండు సంవత్సరాలక్రితం మహబూబ్‌నగర్ సమీపంలో రైలు ప్రమాదం సంభవించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ జాగ్రత్త చర్య తీసుకొనబడినది మహబూబ్‌నగర్ రైలు ప్రమాదంలో పెక్కుమంది మరణించటం, గాయపడటం, రైల్వే ఆస్తికి నష్టం వాటిల్లడం జరిగిన విషయం పాఠకులకు విదితమే. కిందటి సంవత్సరం కూడా ఇలాగే రాత్రి సర్వీస్ అని వేయబడినది.

రేవులలో పరిస్థితి అభివృద్ధి

కలకత్తా, మద్రాసు, విశాఖపట్టణం రేవులలో రేవు కార్మికులు సమ్మె చేసినందువల్ల ఏర్పడిన పరిస్థితి చాలా వరకు అభివృద్ధి చెందినదని కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ ఎస్ కె. పాటిల్ నేడిక్కడ విలేకరులకు చెప్పారు

బొంబాయిలో ఈ రోజున పి.టి.ఐ విలేఖరితో ముచ్చటిస్తూ శ్రీ పాటిల్ మద్రాసులో సాధించిన అభివృద్ధి గణనీయమైనదని అన్నారు. బొంబాయి పరిస్థితికూడా వచ్చే రెండు మూడు రోజులలో బాగుపడగలదని ఆశాభావాన్ని ప్రకటించారు.

దేశ వ్యాప్తంగా సుమారు లక్ష మంది కార్మికులలో ప్రారంభించబడిన ఈ సమ్మెను విరమింప జేయటానికి శుక్రవారంనాడు ప్రజా సోషలిస్టు ఎం. పి. శ్రీ అశోక్ మెహతా ప్రయత్నంచేశారు. శ్రీ మెహతా బొంబాయి పోర్టు ట్రస్టు కార్మిక సంఘ అధ్యక్షులు ఈ సంఘం కూడా సమ్మెలో పాల్గొంటున్నది

శ్రీ మెహతా బొంబాయిలో శ్రీ ఎస్ కె. పాటిల్‌ను ఆయన స్వగృహంలో కలిసి, సమ్మె విరమింపజేయడానికి తన వలుకబడిన ఉద్యోగిస్తానని మాట ఇచ్చాడు.

అయితే ఈ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలు వివరాలు తెలియవలేదు.

వారాంతపు విడుదలపై జూలై 17 నాడు పర్వ జరుపబడుతుందని ప్రభుత్వం తేదీని నిర్ణయించిన తర్వాత కార్మికులు సమ్మెకు పూనుకొనటం ఎవ్విధంగాను సమర్థించ వీలు లేదని శ్రీ పాటిల్ శ్రీ మెహతాకు చెప్పారట

విశాఖపట్టణం రేవులో ఉన్న మొత్తం ఐదు వౌళాలపైన శుక్రవారం నాడు పని జరిగినది.

800 మంది పాకిస్తానీయులకు నోటీసులు

డిబ్రూఘర్ (అస్సాం), జూన్ 20

ప్రస్తుతం ఈ జిల్లాలోఉన్న సుమారు 800 మంది పాకిస్తానీయులు వెంటనే ఈ దేశాన్ని వీడిపోవాలని పోలీసు సూపరింటెండెంట్ ఉత్తరులు జారీ చేశారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఈ నెల 19వ తేదీన నగరానికి వచ్చినప్పుడు విమానాశ్రయంలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, కార్యదర్శి శ్రీ ఎస్. రాంచంద్రారెడ్డి గారలు ఆయనను ఆహ్వానించారు. పై చిత్రంలో ఎడమనుంచి రెండవవారు శ్రీ రంగారెడ్డి, మూడవ వారు శ్రీ రాంచంద్రారెడ్డి, నాల్గవ వారు శ్రీ సాదిక్ అలీ.

ముగ్గురు కాంగ్రెస్ వాదుల సస్పెన్షన్

హైదరాబాద్, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి గారు ఎగువసభ ఎన్నికలను పురస్కరించుకొని పార్టీ క్రమశిక్షణకు భంగకరంగా ప్రవర్తించిన ముగ్గురు కాంగ్రెస్ వాదులను సస్పెండ్ చేశారు

సస్పెండ్ చేయబడిన వారిలో ఒకరు ఒక మండల కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు. ఇతరులు ప్రయోజక సభ్యులు.

ఈ కిరాయోజక సభ్యులు ఇద్దరిలో నుంచి ఒకరైన శ్రీ కె. రామకృష్ణయ్య స్వయంగా ఎన్నికకు పోటీ చేస్తున్నారు సస్పెండ్ చేయబడిన ఇతర కాంగ్రెస్ వాదుల పేర్లు ఇవి: శ్రీ పి. రామకృష్ణయ్య (అలీపూర్ మండల కాంగ్రెస్ సభ్యులు) ఈయనే శ్రీ కె. కృష్ణయ్య పేరును ప్రతిపాదించారు శ్రీ కృష్ణయ్య నామినేషన్‌ను బలపరచినదుకు శ్రీ బండారి రాజారాం అనే అతను సస్పెండు చేయబడినాడు

శ్రీకాకుళంవద్ద బస్సుకు ప్రమాదం

గోతిలో పడిపోగా 20 మందికి గాయాలు

శ్రీకాకుళం, జూన్ 21

శ్రీకాకుళం నుంచి చీపురుపల్లికి వెడుతున్న ఒక బస్సు ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలో ఒక రాయికిరాళ్ళ కన్నే ఉన్న గోతిలో పడిపోగా 20 మంది గాయపడినారు, వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నది గాయపడినవారంతా శ్రీకాకుళం ఆస్పత్రిలో చేర్చబడినారు.

నగరానికి శ్రీ గోపాలరెడ్డి ఆగమనం

హైదరాబాద్, జూన్ 20

కేంద్ర రెవెన్యూ, పౌర వ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గుంటూరునుంచి కాయిలో నేడిక్కడికి వచ్చారు.

శ్రీ గోపాలరెడ్డి నగరంలో జూలై 26వ తేదీ వరకు ఉంటారు. ఆయన తన క్యాంపు ఆఫీసులో ఉంటున్నారు

నిజాంకాలేజీలోని పాలార్ జంగ్ హాలులో రేపు ఆయన ఆదాయ పన్ను అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తారు.

న్యాయార్థప్రతి

న్యాయాన్యాయ, జూన్ 30

అరంభ ధర	34.70
ముగింపు ధర	35.06

లెబనాన్‌లో తిరిగి ఘర్షణ

బీరుట్, జూన్ 20

బీరుట్ పట్టణం మధ్యలో ఉన్న బిటిష్ రాయబారి కార్యాలయం దగ్గర తిరుగుబాటుదారులు ఈరోజున సాయంత్రవేళలో ఘర్షణ పడినారు ఈ ఘర్షణలో దగ్గరలోనే ఉన్న ఒక దుకాణదారు ప్రాణాలు కోల్పోయాడు

నిన్న రాత్రి తిరుగుబాటుదారులు పరిపాలన్ నేషనలిస్టు పార్టీ అని పేరుకల్గిన సభ్యత్వ పక్ష పార్టీ కార్యాలయంపై దాడిచేసి అలజడిని డై నమైట్లు పెట్టి పేల్చడానికి ప్రయత్నించారు.

రాయిటర్ వార్త ప్రకారం బీరుట్‌లోని అమెరికన్ రాయబారి శ్రీ రాబర్ట్ మెలింటన్‌ను హత్యచేయడానికి ప్రయత్నంజరిగిందని, ఆతర్వాత పరిణామాలతో కాల్పులు ప్రారంభమైనాయని రాష్ట్రపతి అన్నారు. అమెరికన్ రాయబారి మెలింటన్ బ్రిటిష్ రాయబారి జార్జి యెడిల్‌టన్‌ను కలిసి రాగానే కాల్పులు ప్రారంభమైనవి

త్వరలో పాకిస్తాన్ ముఖ్య మంత్రిగా సర్కార్ ప్రమాణ స్వీకారం

ఢాకా, జూన్ 20

నూతన పాకిస్తాన్ మంత్రి వర్గం నేటి ఉదయం 10-30 గంటలకు ప్రమాణ స్వీకారం చేసినది. కృషక్ శ్రమిక్ పార్టీ నాయకుడు శ్రీ అబు హుసేన్ సర్కార్ ముఖ్య మంత్రిగా ఈ మంత్రి వర్గం ఏర్పడినది, యునైటెడ్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకుడు శ్రీ ప్రభాష్ చంద్రలాహిరి, రిపబ్లికన్ నాయకుడు శ్రీ అబ్దుల్ హామిద్ గారలు మాత్రం నేడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

తనను సమర్థించే పార్టీ నాయకులను సంప్రదించిన మీదట ముఖ్య మంత్రి శ్రీ సర్కార్ మరి కొందరు మంత్రుల పేర్లను ప్రకటిస్తాడు.

నెహ్రూకు ఉద్వాసన చెప్పడానికి కుట్ర చేసినట్టు ఆరోపణ

మరాఠీ పత్రిక సంపాదకునిపై పరువునష్టం దావా

బొంబాయి, జూన్ 20

గత ఏప్రిల్ 26వ తేదీనాటి "మరాఠీ" అనే వారపత్రికలో ప్రచురింపబడిన ఒక వార్తను పురస్కరించుకొని బొంబాయి షెరిఫ్ శ్రీ జె. సి. షైన్ ఆ పత్రిక సంపాదకుడు శ్రీ పి. కె. అత్రేపైన ఒక స్థానికకోర్టులో పరువునష్టం దావా వేశాడు.

ఆ వార్తలో పండిత నెహ్రూను ప్రధాని పదవిలో నుంచి తొలగించి ఆయన స్థానంలో మొరార్జీ దేశాయి ప్రధానిని చేయడానికి మొరార్జీ దేశాయి షరిఫ్ షైన్ కలిసి ఘోరమైన కుట్ర ఒకటి పన్నారని శ్రీ అత్రే వ్రాశాడట

అంతేకాక మొరార్జీ దేశాయి ప్రధాని అయిన తర్వాత "టైమ్స్ ఆఫ్ ఇండియా" అనే పత్రిక జనరల్ మేనేజర్ అయిన షైన్‌కు భారత ఆర్థికమంత్రి పదవి ఇస్తానని వాగ్దానం చేశాడని కూడా ఆయన వ్రాశాడట.

శ్రీ షైన్ ఈ ఫిర్యాదును అంగీకరించిన అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ శ్రీ ఎస్.ఎ హాట్టియా శ్రీ అత్రేకు ఆగస్టు 27వ తేదీలోగా సమాధానమివ్వాలని ఆదేశిస్తూ సమన్లు పంపారు.

శ్రీ అత్రే బొంబాయి అసెంబ్లీ సభ్యుడు ఆయన సంయుక్త మహారాష్ట్ర సమితి టిక్కట్టుపై ఎన్నికయ్యాడు

భారతీయ సంస్థపై ఖాట్మండు పత్రికల అభాండాలు

భారతదౌత్య కార్యాలయ ఖండన

ఖాట్మండు, జూన్ 20

భారతీయ సహాయసంస్థ ఒకటి ప్రెలుడు, మందుగుండు సామగ్రిని నేపాలీలోనికి చేరవేస్తున్నదని నేపాలీ పత్రికలు రెండు ప్రకటించిన వార్తను ఇక్కడ భారత రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది భారత మిలిటరీ మిషన్ ఇక్కడి పత్రికలకు తప్పుడులను ఉచితగా సంచినదన్న వార్త కూడా పూర్తిగా అబద్ధమని రాయబార కార్యాలయం ప్రకటనలో పేర్కొనబడింది.

కొత్త నూనె గనుల కోసం రెండు చోట్ల అన్వేషణ

రాయ్‌పూర్, జూన్ 20

బొంబాయిలో కాంబేలోను, అస్సాంలో నిహోగర్‌లోను కొత్తగా స్వదేశంలోనే నూనె తవ్వకం ప్రారంభించబడగలదని కేంద్ర ఉక్కు, ఇనుముశాఖల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడిక్కడ అన్నారు

రాంచీకి వెళ్ళిపోయే ముందు మూనా విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ విషయం వెల్లడించారు.

జ్వాలాముఖిలో త్రవ్వకం పని సంతృప్తికరంగా సాగుతున్నదని కూడా ఆయన అన్నారు.

ఇంధనం విషయంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధం చేయడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికే తాము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

ప్రేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని రిట్ పిటిషన్

శ్రీనగర్, జూన్ 20

షేక్ అబ్దుల్లాను జైలునుంచి తెచ్చి కోర్టుముందు హాజర్ పరచి ఆయనపై చట్టానుగుణంగా విచారణ జరపాలని కోరుతూ జమ్మూ, కాశ్మీర్ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు పరచబడింది.

షేక్ అబ్దుల్లాను డిటెన్షన్‌లో పెట్టడం అన్యాయం అని ఆ పిటిషన్‌లో విజ్ఞప్తి చేయబడింది

నిన్న దాఖలు పరచబడిన ఈ పిటిషన్‌కు ఇంకా అనుమతి ఇవ్వబడలేదు ఈ పిటిషన్‌ను షేక్ అబ్దుల్లా కొడుకు ఫారూఖ్ అబ్దుల్లా ప్రవేశ పెట్టాడు.

భదవా మండలికి గ్రీస్ ఫిర్యాదు

న్యాయాన్యాయసమితి, జూన్ 10

పైలట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఉండటం మూలాన గ్రీస్ శాంతిదళాలకు సంరక్షణ కలిగే ప్రమాదం ఏర్పడిందని ఈ రోజున భదవామండలి గ్రీస్ ఫిర్యాదు చేసినది.

రాష్ట్రపతి ఆగమనం

స్టేషన్‌లో ఘన స్వాగతం

హైదరాబాద్, జూన్ 20

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నవరిపాలరంగా పూనా నుంచి ప్రత్యేక రైలులో నేడిక్కడికి వచ్చారు.

సికింద్రాబాద్ స్టేషన్‌లో రాష్ట్రపతికి బహిరంగ స్వాగతం ఇవ్వ గవర్నర్ శ్రీ భీమ్ సేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రపతికి పుష్పమాలలు వేశారు,

రైలులో నుంచి రాష్ట్రపతి రెండు చేతులు జోడించి పట్టుకొని క్రిందకు దిగుతుండగా అక్కడికి ఆయనను ఆహ్వానించడానికి వచ్చిన జన సమూహం హర్షధ్వనులు చేశారు.

తర్వాత ముఖ్య మంత్రి రాష్ట్రపతికి మధ్య ప్రదేశ్ మాజీగవర్నర్ శ్రీ ఫట్టాభి సీతారామయ్యగారిని, కేంద్ర రెవెన్యూ రక్షణ వ్యయ శాఖల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని, రాష్ట్ర మంత్రులను ప్రధానన్యాయ మూర్తిని హైకోర్టు న్యాయమూర్తులను, రెవెన్యూ బోర్డు సభ్యులను, సికింద్రాబాద్ ప్రాంత కమాండర్‌ను, పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్‌ను, ఇతర అధికార, అనధికార ప్రముఖులను పరిచయం చేశారు.

ఒక్కొక్కరితో కలిసిన తర్వాత రాష్ట్రపతి కారులో తొలారంలోని రాష్ట్రపతి నిలయానికి బయలుదేరి వెళ్ళారు.

రాష్ట్రపతి జూలై 17 వరకు అక్కడ ఉంటారు.

స్టేషన్ నుంచి అరుమైళ్ళ దూరంలో ఉన్న సికింద్రాబాద్ పెద్దమండడగా దారికి ఇరువైపుల రాష్ట్రపతి దర్శనం కోసం వేచియున్న ప్రజల అభివందనాలను ఆయన చేతులు జోడించి స్వీకరించారు.

సికింద్రాబాద్‌కు వస్తుండగా దారిలో వారి తరితర స్టేషన్‌లలో కూడా రాష్ట్రపతికి ఘన స్వాగతమివ్వబడినది

వచ్చే ఏడాది నుంచి బస్సు రేట్లు తగ్గింపు

రోడ్డు రవాణా కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 20

తెలంగాణా ప్రాంతంలో వచ్చే సంవత్సరం నుంచి రోడ్డు రవాణా కార్పొరేషన్ బస్సు ఛార్జీలు, మైలుకు 10.26 పైసలనుంచి 7.5 పైసలకు తగ్గించ బడగలవని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఉన్న బస్సులు గాక వచ్చే సంవత్సరం మరో నూరు బస్సులు కొత్తగా వాడకంలోకి వస్తాయి.

ఆంధ్ర ప్రాంతంలో జాతీయకరణకు ముందున్న బస్సు రేట్లు అంటే మైలుకు 7.5 పైసలు. ఇప్పుడు కూడా అమలులో ఉన్నవి. తెలంగాణాలో వచ్చేసారి ఆంధ్ర ప్రాంతంలో కార్పొరేషన్‌కు చాలా తృప్తికరంగా లాభాలు వస్తున్నవని, అందువల్ల తక్కువ ఛార్జీలతో నడపటం సాధ్యమైనదనీ, పది ఎలాఉన్నా తెలంగాణాలో కూడా రేట్లను తగ్గించి రాష్ట్రమంతటా ఒకే రేట్లు అమలు పరచాలని కార్పొరేషన్ సంకల్పించినదనీ, చైర్మన్ శ్రీ ఎమ్. పి. పాయ్ విలేఖరులతో అన్నారు

క్రొత్తగా నూరు బస్సులకు ఆర్డర్లు ఇవ్వబడినవని కూడా శ్రీ పాయ్ వెల్లడించారు. కొత్తగా తెప్పిస్తున్న వాటిలో 60 లేలాండ్ బస్సులు. వీటిలో 54 మంది ప్రయాణం చేయువచ్చు మిగతా 40 మెర్సిడెస్ బస్సులు. వీటిలో వచ్చు 44 మంది ప్రయాణించుటకు వీలుకలదు

సి-కు 12 బస్సులు వచ్చిన వెంటనే ప్రయోగ పరచబడతవి. వచ్చే సెప్టెంబరు నెలలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి క్రొత్త 7 మార్గాలలో బస్సులు నడపవలసి వస్తుంది. నగరంలో కొత్త బస్సులు కొన్ని ప్రవేశపెట్టబడగలవని కూడా ఆయన తెల్పారు.

ఖమ్మం నుంచి ఏలూరుకు నిజాం బస్సు సర్వీసులు కూడా కార్పొరేషన్ నిర్వహించినది ఖమ్మం, ఏలూరు పట్టణాలకు మధ్య దూరం 70 మైళ్ళు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట వరకు మాత్రమే బస్సులు నడుస్తున్నవి ఇక ముందు ఏలూరువరకూ అవే బస్సులు నడుస్తాయి. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య నడుస్తున్న బస్సులను ప్రజలు బాగా ఉపయోగించుకొంటున్నారనీ, ఆ మార్గంలో రైళ్ళలో కన్న బస్సులలో ప్రయాణించే వారి సంఖ్య ఎక్కువైనదనీ వార్తలు తెలిసినవి. ఈ ఒక్కమార్గంలో కార్పొరేషన్ రోజుకు 2000 రూపాయల లాభాన్ని సంపాదిస్తున్నది.

GREEN HOTEL
BOARDING & LODGING
MARKET ROAD Phone No 69 82 SECUNDERABAD.

విళంబినామ సంవత్సరం

శనివారం, జూన్ 21, 1958
ఆషాఢ శుద్ధ చవితి
చవితి వ॥ 10-0
అశ్విని రా॥ 8-42
వర్జ్యం ౬॥ 9-51 మె॥ 11-25 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్‌మెంట్ 4950

శనివారం, జూన్ 21, 1958

పంచాయతి సమితులు-2

అభివృద్ధి కేంద్రాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలన్నిటినీ ఇకముందు పంచాయతీ సమితులే నిర్వహిస్తాయి. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించబడిన మొత్తాలు పంచాయతీ సమితుల పరంచేస్తారు. జిల్లా సిబ్బంది ద్వారా పంచాయతీ సమితులు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. అయితే, ఈపథకం జయప్రదం కావాలంటే పంచాయతీ సమితులు నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామిక సంస్థలై ఉండాలి. ప్రస్తుత ఏర్పాట్లు ప్రకారం, జిల్లా ప్రాంతంలోగల పంచాయతీ అధ్యక్షులను పంచాయతీ సమితి సభ్యులుగా నియమిస్తారు. పంచాయతీకమిటీలు లేని గ్రామాలనుంచి ఒక్కొక్క గ్రామం నుంచి ఒక్కొక్కరిని జిల్లా కలెక్టర్ నామినేట్ చేస్తారు. ఈ నామినేషన్ పద్ధతి వాంఛనీయం కాదు. దానివల్ల లేనిపోని రాజకీయ విభేదాలు, వాదోపవాదాలు చెలరేగే ప్రమాదం ఉన్నది. జిల్లాస్థాయిలో పంచాయతీ సమితిని ఏర్పాటు చేయదలచు కొన్నప్పుడు ఆజిల్లాలోనిగ్రామాలన్నింటిలోను పంచాయితీ కమిటీలను ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకొనటం శ్రేయస్కరం. జూలై 1 వ తేదీన స్థాపించదలచిన పంచాయతీ సమితుల విషయంలో ఇది సాధ్యం కాకపోవచ్చును. కాని ఈ పథకాన్ని ప్రభుత్వం క్రమేణా ఇతర జిల్లాకులకు కూడా వర్తింప జేయదలచుకొన్నది. ఇతర జిల్లాకులలో పంచాయతీ సమితులను నెలకొల్పే లోగానే ఆ జిల్లాకుల లోని గ్రామాలన్నింటిలోను పంచాయతీ కమిటీలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొనవచ్చును.

మరొక విషయం ఏమిటంటే పంచాయతీ సమితులను ఏర్పాటు చేయటం అన్నది బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించిన పథకంలో ఒక భాగంమాత్రమే మెహతా కమిటీ సూచించిన పథకాన్ని సమగ్ర రూపంలో అమలు జరిపితేనేగాని, దాని సాధక బాధకాలు, మంచి చెడ్డలు తెలియవు. జిల్లా కొకటి చొప్పున 20 జిల్లాలలో ఒక్కొక్క పంచాయతీ సమితినిఏర్పాటు చేయటంకన్న, ఏదో ఒక జిల్లాను తీసుకొని అక్కడ ఈ పథకాన్ని సమగ్ర రూపంలో అమలుపరిస్తే బాగుండేది. ఇదుకుగాను జాతీయవిస్తరణ కేంద్రాలు హెచ్చుగా ఉన్న జిల్లాను తీసుకొనవచ్చును. రాష్ట్రప్రభుత్వం ఈవిధంగా చేసినట్లయితే, ఈ పథకాన్ని అన్నికేంద్రాలకు త్వరితగతిని విస్తరింప జేయటానికి అవకాశం ఏర్పడటమేగాక, ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం గడించిన అనుభవం ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శనం కాగలదు.

గ్రామ స్వరాజ్యమే స్వరాజ్య మనిపించుకొంటుంది

ప్రతినిధులద్వారా పరిపాలన స్వపరిపాలన కాదని ఆచార్యభావే

మూసద్ (ఉస్మానాబాద్) జూన్ 19

భారతదేశంలో దుఃఖము దైన్యము తాండవిస్తున్నవని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ ఒకవర్గాల్ల సభలో అన్నారు. 'పరివేలమైళ్ళ దూరంలో ఉన్న నీటిని ఒక వేయిమైళ్ళ దూరంలోనికి తీసుకొని వచ్చిన ఎడల దాహంతో నోరు ఎండిపోతున్న వారి దాహం తీరుతుందా? అని ఆయన ప్రశ్నించారు. దాహం తీరాలంటే దాహం గొనిఉన్నవాని చెంతకు నీరు తీసుకొని వెళ్ళవలసి ఉన్నదని ఆయన అన్నారు. గ్రామస్వరాజ్యం లేకపోతే స్వరాజ్యంనిష్ప్రయోజనం. గ్రామస్వరాజ్యమే స్వరాజ్యమనిపించు కొంటుంది దాహంగా ఉన్నవారికి ఉద్దేశించబడిన నీరు వేయిమైళ్ళ దూరంలో అనగా ఢిల్లీలో ఆపియుంచబడినయెడల దాని వల్ల ఏమి ప్రయోజనము? ఈ నీరు ఇంగ్లండునుంచి ఢిల్లీ వచ్చినప్పటికీస్వరాజ్య విపాసువులుగా ఉన్నవారి దాహాన్ని అది తీర్చజాలదు. ప్రభాతసూర్యోదయం వలె అది ప్రతివాని కుటీరం దగ్గరకు రావాలి.' అని ఆచార్య భావేఅన్నారు

అధికారం కోసం ప్రాకులాడే కార్యకలాపాలలో ప్రజలు ఇప్పుడు తమ శక్తి, సామర్థ్యాలను, ప్రతిభను వినియోగిస్తున్నారని ఆచార్య భావే చెప్పుతూ, ఈ తెలివితేటలను, ప్రతిభనూ క్రమబద్ధంచేసి ప్రత్యక్షంగా ప్రజలసేవకు వినియోగించినప్పుడే పరిస్థితి చక్కబడుతుందని అన్నారు. ఇప్పుడుఇట్టి ప్రత్యక్ష సేవ జరగడంలేదనీ, పరోక్షమైన సేవ, ఎన్నుకోనబడిన ప్రతినిధులద్వారా సేవ జరుగుతున్నదనీ, ఆయన చెప్పుతూ ప్రత్యక్షసేవవల్లనే పరిస్థితి చక్కబడుతుందని అన్నారు.

అధికార పదవులలో చేరడానికి ఎంత ఆకర్షణ ఉన్నా నిర్మాణ కార్యకలాపాలలో నిమగ్నులై ఉన్నవారు అవివేకులుగా భావించబడతారనే విషయం తనకు తెలుసునని ఆచార్యుడు చెప్పుతూ ఇట్టినిర్మాణాత్మకమైన కార్యకలాపాలలో నిమగ్నులై ఉన్నవారు తమ పంథాను వదలకూడదనీ, ముఖ్యమైన ఈ పనిని ఎన్నుకోబడిన ప్రతినిధులకు వదలరాదని ఉద్బోధించారు.

ప్రతినిధుల ద్వారా జరిగే పరిపాలన స్వపరిపాలన అనిపించుకొనదనీ, గ్రామస్వరాజ్యం వల్లనే స్వపరిపాలన సాధ్యమనీ ఆచార్య వినోబాభావే ఉద్ఘాటించారు.

కీ॥ శే॥ బి. ఆర్. సోమయాజులుగారి ప్రశస్త సేవ

రాష్ట్రప్రభుత్వ ప్రశంస

హైదరాబాద్, జూన్ 19.

మే 12 వ తేదీరాత్రి పరమపదించిన విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ బి.ఆర్. సోమయాజులుగారు రాష్ట్రానికి చేసిన ప్రశస్తసేవను జూన్ 12 తేదీ ఆంధ్రప్రదేశ్ గెజిటు ఉగ్గడిస్తున్నది.

గెజిటుప్రకటన ఈ క్రిందివిధంగా ఉన్నది:

"శ్రీ సోమయాజులుగారు 1927 లో మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటులో పవర్ హౌస్ సూపరింటెండెంటుగా చేరారు 1934 లో ఆయన విద్యుచ్ఛక్తి శాఖలో పైశాఖా ఆపరేటింగ్ ఇంజనీరుగా చేరారు. పాపనాశం సూపరింటెండింగ్ ఇంజనీరుగా ఆయనకు ప్రమోషన్ లభించింది. 1948 లో ఆయన మద్రాసు (ఉత్తర) చీఫ్ ఆపరేటింగ్ ఇంజనీర్ అయినారు 1952లో మద్రాసు విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీర్‌గా ప్రమోట్ అయినారు 1953 అక్టోబర్‌లో ఆంధ్ర రాష్ట్రస్థాపన జరగడంతో ఆయనఆంధ్ర రాష్ట్రానికి కేటాయించ బడినారు 1955 డిసెంబరు 8 వ తేదీన ఆయన విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీరు పదవి కంట్రాక్టు పద్ధతిపై తిరిగి ఉద్యోగంలో నియమింపబడిన శ్రీ సోమయాజులుగారు సంస్థానాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాతకూడా విద్యుచ్ఛక్తిశాఖ చీఫ్ ఇంజనీరుగాఉన్నారు. శ్రీ సోమయాజులుగారు ఆత్మసాక్షిగా పనిచేసే అధికారి తనవిధులను ఏమరకుండా నిర్వర్తించే అధికారు. ఆయన మరణం వల్ల విద్యుచ్ఛక్తిశాఖకు, రాష్ట్రానికి తీరనిలోటు కలిగింది" అని గెజిటు ప్రకటన అంటున్నది.

లెబనాన్‌లో విదేశ సైన్యాల జోక్యం

సమితి కార్యదర్శి వ్యతిరేకత

బీరుట్, జూన్ 19

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్‌షెల్డ్ నేడిక్కడ లెబనాన్ అధ్యక్షుడు శ్రీ కామిలి చమూన్‌ను కలుసుకొని రెండు గంటలసేపు లెబనాన్ క్లిష్ట పరిస్థితులను గురించి చర్చలు జరిపారు.

శ్రీ హేమర్‌షెల్డ్ నేటి ఉదయమే విమానంలో ఇక్కడకు వచ్చారు.

భారతప్రతినిధి శ్రీరాజేశ్వరదయాళ్‌తో సహా సమితి పరిశీలక సభ్యులు ముగ్గురూ కూడా చర్చలలో పాల్గొన్నారు. అధ్యక్షుడితో సమావేశం ముగిసిన తరువాత శ్రీ హేమర్‌షెల్డ్ కమిషన్ సభ్యులతో విడివిడిగా చర్చలు జరిపారు.

సిరియా మీదుగా విమానం ప్రయాణం చేయటానికి సశాలంలో అనుమతి దొరకని కారణంగా, రణవీర నాయకత్వాన బీరుట్‌కు ప్రయాణం చేస్తున్న 9 మంది మిలిటరీ పరిశీలకుల బృందం డమాస్కస్ విమానాశ్రయంలో దిగినది. బహుశ నేటి రాత్రి పోర్టు పోయిన తరువాత ఈదళం బీరుట్ చేరుకొన వచ్చునని భావించబడుకున్నది.

నార్వేనుండి పదిమంది, ఫిన్లాండ్ నుండి నలుగురు, స్వీడన్ నుండి అరుగురు పరిశీలకులు కూడా నేడే ఇక్కడకు చేరారు. నేడిక్కడకు చేరిన వారితో సహా పరిశీలకుల సంఖ్య 89 అయినది.

అమెరికాను అతి సన్నిహితంగా అనుసరిస్తున్న బ్రిటన్‌కూడా తన దేశీయులు లెబనాన్ వీడటానికి అనుమతించినది: పి. టి. ఐ.—

రాయిటర్ విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు:

లెబనాన్ వ్యవహారంలో బ్రిటన్ అమెరికా సైనికజోక్యానికి తాను అంగీకరించనని శ్రీ హేమర్‌షెల్డ్ స్పష్టంచేసినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. సరిహద్దు పర్యవేక్షణకు సమితి పరిశీలకబృందం చాలునని ఆయన భావిస్తున్నారట.

తెల్లటి జీపులలో అల్లర్లు జరిగిన ప్రాంతంలో పర్యటిస్తున్న శ్రీ హేమర్‌షెల్డ్ ప్రతి ఊరు, హాస్పిటల్స్‌లో ఉన్న సిరియన్ శరణార్థులను చూడటానికి నిరాకరించారనీ. లెబనాన్ ఫిర్యాదుకు సంబంధించి తమకిప్పటికే తగుసాక్ష్యం అందినట్లు వారు వెల్లడించారనీ పైఅధికార వర్గాలవల్ల తెలుస్తున్నది.

గత 5 వారాలుగా రోజురోజుకు క్లిష్టంగా పరిణమిస్తున్న సమస్యను పరిష్కరించటానికిగాను శ్రీ హేమర్‌షెల్డ్ ఇక్కడకు వచ్చిన వెంటనే తన ప్రయత్నాలను ప్రారంభించారు.

నార్వే ప్రతినిధి శ్రీ ఆడ్‌బుల్, ఈక్వెడార్ ప్రతినిధి సెవార్‌గాలోప్లాజా, భారత ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్‌గార్లతో శ్రీ హేమర్‌షెల్డ్ నేడు మధ్యాహ్నంవరకు చర్చలు జరిపారు.

రక్షణ ఏర్పాట్లు చేయబడి అధ్యక్షుడు చమూన్ అధికార నివాసానికి శ్రీ హేమర్‌షెల్డ్ వెళ్లారు రెండు గంటలసేపు సమావేశం జరిగినది.

ఒకవైపు సమితి కార్యదర్శి శాంతి నెలకొల్పటానికి ప్రయత్నిస్తుండగా మరొక వంక పశ్చిమ రాజ్యాల వారు పోరాటం అంత మొందించటానికి ప్రయత్నిస్తున్నారు.

తిరుగుబాటును అణచటానికి సర్వ ప్రయత్నాలు చేయమని అధ్యక్షునికి పశ్చిమ రాజ్యాలవారు సచ్చబెబుకున్నారనీ, అలా అణచక పోయినట్లయితే, సమాదం సంభవించగలదని కూడా వారు అంటున్నారనీ తెలుస్తున్నది.

ప్రస్తుతం తిరుగుబాటును అణచటానికి తగినంత సైన్యం ప్రభుత్వానికి కలదనీ, ఇక కొంతకాలం గడిస్తే తిరుగుబాటుదారుల బలం అధికమై ప్రభుత్వ సేనలది క్రిందిచేయి కాగలదనీ పశ్చిమ రాజ్యాలవారు తమ రాయబారుల ద్వారా అధ్యక్షుడు చమూన్‌కి తెలియ జేశారట. లెబనాన్ సిరియా సరిహద్దును మూసి వేసినందువల్ల ఇప్పుడు జరుగుతున్న అల్లర్లు కొనసాగుతునే ఉండగలవనీ, సరిహద్దు మూసి వేయటంతోపాటు తిరుగుబాటుదారులను అణచి వేయటానికి పెద్దపెట్టున ప్రయత్నాలు చేయాలనీ పశ్చిమరాజ్యాలు భావిస్తున్నట్టు దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

తిరుగుబాటు దారుల అధీనంలో ఉన్న ప్రాంతాన్ని చూడడం తటస్థించిన విస్పష్టమైన పరిశీలకులు, తిరుగుబాటుదారుల మధ్య చౌకబారు ఆయుధాలు మాత్రమే ఉండటం చూచి చకితులైనారు.

తిరుగుబాటుదారులవద్ద, తుపాకులు, రైఫిల్లు, చిన్నరకం మరతుపాకులు ఉన్నాయి. ప్రభుత్వ సైన్యాలవద్ద, టాంకులు మిరఫిరంగులు, టాంక్ విధ్వంసక యంత్రాలు ఉన్నాయి.

తిరుగుబాటుదారులే ప్రభుత్వ సైన్యాలను అణచిపెట్టుతున్నవనీ ప్రభుత్వసైన్యాలు అసహాయస్థితిలో ఉన్నాయనీ ఇక్కడ సర్వత్రా భావింపబడుతున్నది.

నిన్నరాత్రి పెక్కుదోట్ల బాంబు పేలుడు సంఘటనలు సంభవించినవి నేడు మాత్రం దేశమంతటా పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

నెలరోజుల క్రితం నాసర్‌తో అమెరికా రాయబారి జరిపిన చర్చలు

కైరో, జూన్ 19

లెబనాన్ ప్రతిపక్షం తనకు బాధ్యత వహించదనీ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సహకారంతో అది తన పథకాలను రూపొందించుకొనదనీ, నెలరోజుల క్రితం శ్రీ నాసర్ అమెరికాకు తెలియజేసినట్లు నేడిక్కడ ప్రకటించబడినది.

శ్రీ నాసర్, అమెరికా రాయబారుల మధ్య జరిగిన సంభాషణను గురించి మొట్టమొదటిసారి సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ సాద్ ఆఫా ప్రకటించారు, గత మే 20వ తేదీన అమెరికా రాయబారి శ్రీ నాసర్‌ను కలుసుకొని లెబనాన్ సమస్యను పరిష్కరించటానికి వ్యక్తిగత పలుకుబడిని ఉపయోగించమని ఆయనను అర్థించాడని, న్యూయార్క్ టైమ్స్ పత్రిక సంపాదకుడు వ్రాసినట్టు, లెబనాన్ వ్యవహారంలో జోక్యం కలిగించుకొనడం ఆపమని రాయబారి శ్రీ నాసర్‌ను కోరాడన్న వార్త సరికాదని శ్రీ ఆఫా అన్నారు.

లెబనాన్ ప్రతిపక్షం తనకు బాధ్యత వహించదనీ, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సహకారంతో అదిదానిపథకాలను తయారు చేసుకొనదా అని శ్రీ నాసర్ రాయబారికి స్పష్టంచేసినట్టు కూడా శ్రీ ఆఫా వెల్లడించారు.

రక్తపాతం తప్పించటానికి,సమస్యను పరిష్కరించటానికి అమెరికాతో కలసి మధ్యవర్తిత్వం జరపటం తమకు ఆమోదమేనని అమెరికా ప్రభుత్వానికి తెలియ పరచమనికూడా శ్రీ నాసర్ రాయబారితో అన్నారట. లెబనాన్ వ్యవహారంలో అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొన్నదని శ్రీ డల్లెస్ కూడా ఏ అధారాలతో అరోపించాడో తనకు తెలియ జేయమని కూడా శ్రీ నాసర్ రాయబారిని కోరాడనీ, అయితే ఇంత మటుకు అందుకు సమాధానం రాలేదనీ శ్రీ ఆఫా అన్నారు.

శ్రీ పోకర్‌మల్ గుప్తాకు జరిమానా

ప్రభుత్వాధికారులను అడ్డగించాడనే నేరం

హైదరాబాదు, జూన్ 18

హైదరాబాద్, ప్రముఖ వర్తకుడూ మున్సిపల్ కార్పొరేటరు ఐన శ్రీ పోకర్‌మల్‌కు మూడోడివిజన్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ సి. ఆగారెడ్డి రూ. 500 జరిమానా లేక ఒకమాసం విడిఖైదు విధించారు.

ఆంధ్రప్రదేశ్ అమ్మకంపన్ను చట్టం 10 వ సెక్షనుక్రింద న్యాయసమ్మతమైన విధులను నిర్వర్తిస్తున్న ప్రభుత్వాధికారులను అడ్డగించిన నేరానికి గాను ఈశిక్ష విధించబడింది.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల డిపార్టుమెంటుకుతెందిన స్పెషల్ అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసరు సర్దార్ దేవేందర్ సింగ్ జూలై 1957 డిసెంబరు 9వ తేదీన పిర్యాదు చేశాడు లెక్కలను తనిఖీ చేయడానికి తాను 1957 నవంబరు 28న ముక్తార్ గంజ్‌లోని గుప్తా దుకాణానికి వెళ్ళినప్పుడు గుప్తా లెక్కల పుస్తకాలను చూపడానికి నిరాకరించడం మాత్రమేగాక తన్నూ, అమ్మకంపన్ను శాఖనూ దూషించాడని సర్దార్ దేవేందర్ సింగ్ జూలిఫిర్యాదు చేశాడు గుప్తా తన్ను బెదరించాడనీ, తాను పలుకుబడికల వ్యక్తి అనీ, తన్ను డిస్‌మిస్ చేయిస్తానని అన్నాడనీ ఆఫీసరు ఆరోపణ చేశాడు.

గుప్తా నేరస్థుడని నిర్ణయించి మేజిస్ట్రేటు ఆతనికి రూ 500 జరిమానా లేక ఒక నెల విడి కారాగార శిక్ష విధించాడు.

నిన్న తీర్పు చెప్పవలసి ఉండెను కాని, గుప్తా కోర్టులో లేనందున ఆతనిపై వారంటు జారీ చేయగా నేడు ఆతడు కోర్టుకు వచ్చి శిక్షను స్వీకరించాడు.

స్పుత్నిక్ రంగు మారుతూ ఉండడానికి కారణం ఏమిటి?

రచన: ప్రొఫెసర్ ఎ జమెర్క్స్, డి ఎస్, సి. (భూగోళ శాస్త్రం). లెహిగ్ యూనివర్సిటీ ఉన్నత నౌకా ఇంజనీరింగ్ కళాశాల, వాతావరణ శాస్త్ర శాఖ అధిపతి

రెండవ స్పుత్నిక్‌ను మామూలు కంటితో చూచినప్పుడు గూడ కొన్ని వింతయిన అంశాలు తెలియవచ్చాయి.

రాత్రులందు స్పుత్నిక్ అంత తేజోవంతంగా యెందువల్ల కనబడుతుందో తరచు ప్రశ్న వేయబడుతుంది ఎందువల దాని రంగు మారుతూ ఉంటుంది? ఒకప్పుడది పసుపు వచ్చగాను, మరొకప్పుడు ఎర్రగాను ఉంటుంది. ఒకప్పుడది వర్ణహీనమయి పోవడమూ, మరొకప్పుడు తేజోవంతం కావడమూ యెలా జరుగుతుంది?

వాతావరణంలోంచి ప్రసరించే సౌరకిరణాల యొక్క వింత లక్షణాలను గురించి కొంత తెలుసు కొందము. భూమండలంపైన సూర్యుడి వెలుగు పడ్డప్పుడు ఒక భాగం తేజోవంతంగాను, మరొక భాగం అంధకారబంధురంగాను ఉంటుంది, తేజోవంతమైన భాగాన్నీ, అంధకార యుతమైన భాగాన్నీ వేరుచేసేరేఖను ప్రకాశరేఖ (టెర్మినేటర్) అంటారు, ప్రకాశాప్రకాశరేఖను తాకేసూర్యకిరణాలుతక్కువ తేజస్సుకలవై ఎర్రరంగునుకలిగి ఉంటూ భూమండలజలపైపు వొంగుతుంటాయి.

గాజు పట్టకమువలె పనిచేసే వాతావరణం మూలాన సూర్యకిరణాలు ఇలాంటి మార్పును చెందుతాయి. భూమినుండి పైకి పోయినకొద్దీ సాంద్రత తగ్గిపోతుంది గాబట్టి "ప్రకాశాప్రకాశరేఖ" పైనగల వాతావరణ కారణంగా సూర్య కిరణాలలో పెద్దమార్పులు కలుగవు. భూమినుండి ఒకటి రెండు కిలోమీటర్ల వరకు సూర్య కిరణాలు ఎర్రగా ఉంటాయి రెండవ కిలోమీటర్ నుండి నాల్గవ కిలోమీటర్ యెత్తువరకు నారింజపండురంగులో ఉంటాయి. నాల్గవ కిలోమీటర్ నుండి ఏడవ కిలోమీటర్ వరకు పసుపుపచ్చరంగుగాను, ఆపైన తెల్లగాను ఉంటాయి. కాని 25 కిలోమీటర్ల యెత్తున మాత్రం ఆకుపచ్చరంగులో ఉంటాయి. ఇక్కడ సూర్యకిరణాలు "ప్రకాశాప్రకాశరేఖ" పైగా ప్రసరితమై ఆకుపచ్చరంగులోకి మారిపోతాయి.

స్పుత్నిక్ భూమియొక్క అంధకారపు భాగంనుండి తేజోవంతపు భాగంపైకి వచ్చేటప్పుడు అది మొట్టమొదట కొద్ది తేజోవంతంగా ఉండి తర్వాత ఎర్రగాను అ తర్వాత తేజోవంతమైన నారింజరంగులోను అటు తర్వాత తేజోవంతమైన పసుపుపచ్చరంగులోను కనబడుతుంది ఇంకా ఇంకా పైకి వెళ్ళినప్పుడు తేజోవంతమైన తెలుపురంగులో అగుపడుతుంది: అటుతర్వాత అది సూర్యకాంతి ఆకుపచ్చగా ఉండే మండలంనుండి ప్రయాణం చేస్తుంది. ఈ విధంగా స్పుత్నిక్ అకాశంలోని వివిధ స్థాయిలలోంచి వయనిస్తున్నప్పుడు వివిధ వర్ణాలలో అగుపడుతూ ఉంటుంది

ఆకాశంలో విమానాలు ఢీకొనకుండా "రహదారులు"

అమెరికాలో కొత్త ఏర్పాట్లు

న్యూయార్కు, జూన్ 19

అమెరికాలో,సివిల్ ఏరోనాటిక్స్ కార్యాలయం వారు సురక్షితమైన మాతర ఆకాశ మార్గాలలో మొదటివానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ మార్గాలను "ఎక్స్‌ప్రెస్ రహదారులు" అంటారు. ఆకాశంలో విమానాలు సాధ్యమైనంత వరకు ఢీకొనకుండా చేయడానికి వారు ఈ నూతన పద్ధతిని అమలులోకి తెస్తున్నారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన రెండు రహదారుల ద్వారా ఏరో నాటిక్ కార్యాలయం వారి అనుమతి గల విమానాలు మాత్రమే వెళ్ళాలి. అంటే, వీటి ద్వారా ఎగిరి వెళ్ళే విమానాలన్నీ ఏరోనాటిక్స్ కార్యాలయం వారి కంట్రోలులో ఉంటాయన్న మాట

ఈ దారులు తూర్పు కోస్తా నగరాలైన న్యూయార్కు, వాషింగ్టన్, పడమటి కోస్తా నగరాలైన శాన్ ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజెలిస్ నగరాలను కలుస్తున్నాయి. వీటిలో వచ్చి పోయే విమానాలు ఒక దాని నొకటి ఢీకొనడానికి వీలు లేనంత దూరంగా అవి ఎగిరి వెళ్ళేటట్లు ఏరో నాటిక్స్ కార్యాలయం వారు వాటిని కంట్రోలు చేస్తుంటారు.

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

జూన్ 25 వ తేదీన హైదరాబాద్‌లో

హైదరాబాద్, జూన్ 18

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గసభ హైదరాబాద్ నగరంలో జూలై 8వ తేదీనుంచి జరుగుతుంది.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ గారు గూడా సభలో పాల్గొనవచ్చు.

ఫ్రాన్స్ ప్రభుత్వంచే రుణ సేకరణ

పారిస్, జూన్ 18

ఫ్రాన్స్ ఆర్థిక పరిస్థితి పటిష్ఠం చేయటానికి గాను ప్రభుత్వం రుణం సేకరించదలచినదని ఆర్థిక మంత్రి శ్రీ పినే నిన్న రాత్రి ప్రకటించాడు.

ఫ్రాన్స్ కష్టాలన్నింటికీ కారణం ఆర్థిక దుస్థితేనని, ఆర్థిక ప్రతిష్ఠతను సాధిస్తే కష్టాలు నుండి కడతేరినట్లేనని ఆయన నిన్న రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

లండన్, జూన్ 18

హంగెరీ విప్లవ నాయకుడు శ్రీ ఇమ్రినగీ ఉరితీయబడినందుకు బ్రిటిష్ పార్లమెంట్‌లోని 18 మంది లేబర్ పార్టీ సభ్యులు తీవ్ర ఆక్షేపణ ప్రకటించారు.

మంథెన తాలూకాలో ఖనిజ సంపద

సద్వినియోగం చేయటానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 20

మంథెన తాలూకా వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులు శ్రీ డి రంగారావుగారు ప్రభుత్వమునకు యీ క్రింది విధముగావిజ్ఞప్తిచేయుచున్నారు:

'కరీంనగరం జిల్లా మంథెన తాలూకా చాలా వెనుకబడియున్నది గుట్టలు, అడవులతో నిండియున్నది ఈ తాలూకాలో ఇనుము, పాదరసము బాక్సైట్ మాంగనీసు, అభ్రకము, బొగ్గు మున్నవనాయి శాఖాబండ మొదలగు వి ఎన్నో యోర రకరకాల ఖనిజములు పుష్కలంగా ఉన్నవి.

"ఈ తాలూకాలోగల విప్లవ పల్లి (రామకృష్ణాపురం) ఖమ్మపల్లి, దరియాపురం, కేశవపల్లి శ్రీ రాంపురం గ్రామాలలో గలగుట్టలలో 10 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఇనుపగనులు గలవు. ఇవి పూర్వము ఇనుము వండిన విదర్భము ఎన్నో యోగలవు ఇచ్చటవు దే ఇనుము ఇటీవల ఆవిష్కరించబడి 68 శాతం ఇనుము ఉన్నట్లుగా తెలుసుకోబడినది. ఈ గనులు మంథెనకు సుమారు 6 మైళ్ల దూరంలో ఉన్నవి

నాలుగు "మాసముల కితం (మైన్) శాఖా డైరక్టర్, కరీంనగరం జిల్లా ఆటవీశాఖాధికారి గనుల ప్రాంతాలకు వెళ్లి పరిశీలన జరిపియుండిరి. చాలా మంది ప్రయివేట్ కంట్రాక్టర్లు వీజ్ఞప్తి తమకు ఇవ్వవలసినదిగా దరఖాస్తులు పెట్టియున్నారు. ఇనుపగుట్టపై మూలు వంటచెలుకు మాత్రం గలదు 'దీనిపై నగలకర్ర 2 8 4 క్లాస్ గైవాసము తప్ప మంచికర్ర లేదని అటవీశాఖావారు తమపై అధికారులకు రిపోర్టు ఇచ్చియున్నట్లుగా తెలియుచున్నది. ఇటువంటి జాతీయ సంపదగురించి శ్రద్ధ తీసుకొనవలసినదిగా యెన్నియోసార్లు ప్రభుత్వానికి మెమోరాండముల ద్వారా విజ్ఞప్తి చేసియున్నాము

"ఈ తాలూకాలో కూలిచేసేవారు వారు అధిక సంఖ్యలో ఉన్నారు

"కూలినములు దొరకనందున జీవనోపాధి గడుపుకోలేని పరిస్థితులలోతాలూకాలోని వేలాది కూలీలు రామారం కొత్తగూడెం మున్నగు సరిహద్దులకు వెళ్ళి కాలం గడుపుచున్నారు.

'పిట్టనొటికి ప్రభుత్వము దృష్టిలో నుంచుకొని వెంటనే భూగర్భ పరిశోధకులచే పైన పేర్కొనబడిన ఖనిజములను పరిశోధనచేయించి, ప్రభుత్వము ద్వారానైనా లేక ప్రయివేట్ కంట్రాక్టర్ల ద్వారానైనా ఖనిజ సంపదను బైటకు తీయించినచో వెనుకబడిన తాలూకా బాగుపడి, వేలాది కూలీలకు జీవనోపాధికల్పించినవారు కాగలరు. ఇంతేగాక ప్రభుత్వమునకు గూడ కొంత ఆదాయం లభించగలదు వెంటనే దాని గురించి ప్రభుత్వం తగు శ్రద్ధ తైలాని గట్టి కర్య తీసుకొనగలందులకై విజ్ఞప్తి చేయుచున్నాను."

గ్రీకులకు, తురుష్కులకు ప్రత్యేక శాసనసభలు

సైప్రస్ సమస్య పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం పథకం

లండన్, జూన్ 19

సైప్రస్ భవిష్యత్తుకు బ్రిటన్ తయారు చేసిన పథకం మధ్యధరా సముద్రంలోని ఆద్వీపానికి ప్రజా ప్రతినిధి ప్రభుత్వాన్ని ఇస్తుందనీ, ప్రత్యేకంగా తమ తమ సంఘాలకు సంబంధించిన విషయాలలో టర్కులకు, గ్రీకులకు స్వపరిపాలన లభిస్తుందనీ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ ఈ రోజున పార్లమెంటులో ప్రకటించారు.

సైప్రస్ భవిష్యత్తుకు సంబంధించిన ఈ ప్రకటనను ప్రధాని రెండు రోజుల కిందటనే చేయవలసి ఉండెను. కాని నాటో ప్రాధాన్యతపై ఆయన దాన్ని ఆపి ఉంచారు.

ఈరోజున ఆయన ప్రకటన చేస్తూ ఈ విధానాన్ని అమలు చేయడంలో సమన్వయం కావాలని సైప్రస్ భవిష్యత్తు విషయమై తగాదా పడుతున్న గ్రీసు ప్రభుత్వమూ, టర్కిష్ ప్రభుత్వమూ కోరదగినవని మాక్మిలన్ అన్నారు

ఈ నూతన విధానము ననుసరించి సైప్రస్‌లోని టర్కులు,గ్రీకులు ద్వీపం భవిష్యత్తులో భాగస్వాములుగా ఉంటారు ఇంతేగాక బ్రిటిష్ ప్రభుత్వము గ్రీస్ ప్రభుత్వము, టర్కిష్ ప్రభుత్వము గూడా అందులో భాగస్వాములుగా ఉంటాయి ఈసమస్యనువిచారించడంలో సహకారభావం చూపాలనీ, అమితత్వాన్ని వర్జించాలనీ గ్రీసు, టర్కీల ప్రధానమంత్రులకు స్వయంగా నేను వ్యక్తిగతమైన విజ్ఞప్తిచేశాను' అని ప్రధాని అన్నారు.

ఈనూతన భాగస్వామ్య సిద్ధాంతాన్ని అమలుచేయడానికి వ్యవధి కొరడానికానుఈద్వీపముయొక్క అంతర్జాతీయ స్థితి 7 ఏళ్ల వరకు యథా పూర్వకంగా ఉంటుంది. ఏమీ మారదు. అని ప్రధాని అన్నారు. (అనగా 7 ఏళ్ల వరకు ఈద్వీపము బ్రిటిష్ సార్వాధిపత్యం క్రింద ఉంటుంది.)

తమ్ము టర్కిష్ జాతి వారుగా పరిగణించాలని టర్కులు కోరుతున్న కోర్కెను సంతృప్తి పరచడానికిన్ని తమ్ము గ్రీకు జాతివారుగా పరిగణించాలని గ్రీకులు కోరుతున్న కోర్కెను సంతృప్తి పరచడానికిన్నీ బ్రిటిష్ పౌరసత్వాన్ని ఉంచుకుంటూ గ్రీకులను గ్రీక్ జాతివారుగానూ, టర్కులను టర్కిష్ జాతివారుగానూ గుర్తించే యేర్పాట్లు బ్రిటకు సమ్మతంగా ఉంటుందని ప్రధాని అన్నారు.

ఈ పథకాన్ని అనుసరించి గ్రీకులకు ఒక ప్రతినిధి సభ, టర్కులకు విడిగా మరొక ప్రతినిధి సభ ఉంటవి. తమతమ సంఘాలకు సంబంధించిన విషయాలలో చట్టాలు చేసే అధికారం ఆ సభలకు ఉంటుంది.

ఈ సాంఘిక విషయాలు తప్పించి

నేడే చూడండి! నేడే చూడండి!!

శ్రీశక్తి ఫిల్మ్స్ వారి

హారా బ్రిజ్

నటీ. టులు:

అశోక్ కుమార్, మధుబాల, కె. ఎన్. సింగ్, సుందర్, కమ్మూ, మదన్ పురి, కృష్ణకాంత్, కుందన్, ఓ.ప్రకాష్

నిర్మాత, దర్శకుడు
శక్తిసామంత్

సంగీతం:
ఓ. పి. నయ్యర్

ప్యారడైజ్
సికింద్రాబాద్

రాయల్
హైదరాబాద్

ఆటల సమయాలు: 8-30, 6-30, 9-30

—జగత్ పిక్చర్స్ రిలీజ్—

(Trupix)

అంబాలా గ్రామంలో చరఖా కేంద్రానికి ప్రారంభోత్సవం

(ఎ. ఎస్. పి. న్యూస్) అంబాలా, జూన్ 18

స్థానిక బ్లాక్ డెవలప్ మెంట్ అధికారి మరియు అధికారులు ప్రముఖులు గత రెండు నెలలుగా జరిపిన కృషి ఫలితంగా ఈ నెల 19వ తేదీన ఇక్కడ అంబర్ చరఖా కేంద్రం ప్రారంభించబడినది.

జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు మహిళా సంఘం అధ్వర్యాన కేంద్రం ప్రారంభించబడినది

అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి సీతాకుమారి, పలువురు స్థానిక అధికారులు, తాలూకా కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మరి కొందరు ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ప్లానింగ్ అధికారి శ్రీ కె. వి. రెడ్డి, బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీ వెల్దుర్తి మాడిక్యరావు, తదితర ప్రముఖులు ఈ సందర్భంలో అంబర్ చరఖా ప్రయోజనాలను గురించి ప్రసంగించారు.

అంబర్ చరఖా కేంద్రం పట్ల స్థానిక ప్రజలు శ్రద్ధా సక్తులు ప్రదర్శిస్తున్నారు ప్రస్తుతం 20 మంది సభ్యులతో మాత్రమే కేంద్రం ప్రారంభించబడినా, ముందు ముందు పెక్కుమంది మహిళలు చేరగల అవకాశాలు ఉన్నవి కేంద్రాన్ని అభివృద్ధిపరచే ప్రయత్నాలు కూడా జరుగుతున్నవి

దక్షిణ ఫ్రాన్స్‌లో ప్రభుత్వ, ప్రతిపక్ష వర్గాలమధ్య సంఘర్షణ

పెక్కుమందికి గాయాలు

దక్షిణ ఫ్రాన్స్, జూన్ 18

స్థానిక ప్రజారక్షణ సంఘాన్ని సమర్థించే వర్గానికి, రామాతు రిపబ్లిక్, రక్షణ రిపబ్లిక్ రక్షణ కమిటీని సమర్థించే వర్గానికి మధ్య సంఘర్షించిన కొట్లాటలో పెక్కుమంది గాయపడ్డారు. గాయపడిన వారిలో పెక్కుమంది పారాట్రూపర్లు కూడా ఉన్నారు.

ప్రజారక్షణ సంఘం, యుద్ధవిరామ చిహ్నాలవద్ద నిర్వహించిన ఒక ఉత్సవంలో పాల్గొన్న పారాట్రూపర్లు, తిరిగి వచ్చేదారిలో విరోధి వర్గం సమావేశం జరుగుతున్న కార్మిక సంఘ భవనం దాటి వెడుతుండగా ఈ సంఘటన జరిగింది. "అల్జీరియా ఫ్రాన్స్ వారిదే"నని పారాట్రూపర్లు నినాదాలు చేయగా వారిపై రాళ్ళవర్షంకురిసినది

జెగ్రెబ్, జూన్ 19

ఇటీవలి గడిచిన తరువాత ప్రచురించబడిన నాటి నుండి పాంగెరే యుగోస్లావియాలో కలసిఉన్న తన సరిహద్దుపై రాకపోకలను నిలిపి వేసినది.

పిల్లలపట్ల తగుశ్రద్ధ వహించటం అవసరం

కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఉద్బోధ

ఏలూరు, జూన్ 19

బాల్యదశలో తగు జాగ్రత్త వహించబడని కారణాన విద్యార్థులలో క్రమశిక్షణ మృగ్యమౌతున్నదని కేంద్ర విద్యాశాఖ వ్యవహారాల ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఇక్కడ అన్నారు

భారత శిశు సంక్షేమ మండలి పశ్చిమ గోదావరి శాఖకు సోమవారం నాడు శ్రీమతి మీనన్ ప్రారంభోత్సవం చేశారు బాలబాలికలను గురించిన జాగ్రత్త గైకొనబడని పక్షంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లదన్నారు. నేడు అలక్ష్యం చేయబడిన బాలలే రేపటి పౌరులు జాగ్రతలని ఆమె అన్నారు

మండలి ఆంధ్ర శాఖ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీరఘురాం సమావేశానికి అధ్యక్షత వహించారు.

శిశు సంక్షేమోద్యమ కార్యకర్తలు సర్వదా అవిటి బాలలనుగురించి, బాల నేరస్థులను గురించి ప్రసంగాలు చేస్తుంటారని శ్రీమతి మీనన్ అన్నారు బాలలు నేరస్థులవటానికి కారణమేమిటని ఆమె ప్రశ్నించి ఇలా సమాధానమిచ్చారు.

"బాల్యదశలో తగిన జాగ్రత వహించక పోవటం వల్లనే బాలనేరస్థులు తయారౌతున్నారు"

అన్ని విధాల ఆరోగ్యంగా ఉండి తెలివితేటలు కలిగిన అసంఖ్యాక బాల బాలికలను గురించి సంక్షేమోద్యమ కార్యకర్తలు జాగ్రత్త వహించాలని ఆమె ఉద్బోధించారు. స్వాతంత్ర్యం లభించి పది సంవత్సరాలైనా అసంఖ్యాక బాలబాలికలకు తగు విద్యాసౌకర్యాలను ప్రభుత్వం కలుగ జేయకపోవటం దురదృష్టకరమని ఆమె అన్నారు

సమాజవర్గం మధ్య తరగతులవారు కూడా బాలల విషయమై జాగ్రత్త వహించటంలేదని, క్రమశిక్షణలో పెంచటం లేదని ఆమె విమర్శించారు సేవాదృష్టితో పెద్ద ఖర్చు లేకుండా కార్యకర్తలు ఈ సమస్యను ఎదుర్కొనవచ్చునని ఆమె సూచించారు. పిల్లల మనస్తత్వానికి హానికలిగించే చిత్రాలను కూడా ఆమె విమర్శించారు. అపాత్రాయులను పెద్దలను అవహేళన చేసే పిల్లల చిత్రాలు తనకు బాధ కలిగించాయని, పెద్దలకు ఉద్దేశించబడిన చిత్రాలను పిల్లలుకూడా చూడటం తటస్థిస్తున్నదని,ఇందుకు సంబంధించిన అధికారులు తగిన శ్రద్ధవహించక పోవడమే దానికి కారణమని, ఇటువంటి విషయాలలో పెద్దలు జాగ్రత్త వహించటం అవసరమని, శ్రీమతి లక్ష్మీ మీనన్ అన్నారు.

టెక్నికల్ డిప్లొమా పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 20

ఆంధ్ర ప్రదేశ్ అభ్యర్థుల నిమిత్తం రాష్ట్ర సాంకేతిక విద్యా బోర్డువారు గత ఏప్రిల్ లో నిర్వహించిన టెక్నికల్ డిప్లొమా పరీక్షలో ఈ క్రింది వారు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించబడినది.

సివిల్ ఇంజనీరింగ్

ప్రథమ శ్రేణి

29 32 38 46 70 76
77 128 133 137 148
185 231 252 300

ద్వితీయ శ్రేణి

30 33 35 36 39 40
41 42 44 51 53 59 60
61 67 72 73 78 80 81
83 86 88 89 93 96 105
107 115 116 125 129 130
134 136 137 140 143 146 147
151 153 169 184 190 191 192
196 197 199 204 207 210
211 213 214 220 226 235
236 240 247 254 255 256 261
262 263 266 267 272 277
280 281 290 292 298 299

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

ప్రథమ శ్రేణి

339 340 341 345 347 349 352
354 355 357 363 365 391
394 395 404 409 412 416

ద్వితీయ శ్రేణి

342 343 344 348 350 351
353 356 358 359 361 362
366 367 368 370 371 382
383 384 385 388 389 393
396 402 411

ఫిషరీస్ టెక్నాలజీ మరియు నేవిగేషన్

ద్వితీయ శ్రేణి

421 422 424 425 436 437

మెకానికల్ ఇంజనీరింగ్

ప్రథమ శ్రేణి

438 449 451 453 456 491
498

ద్వితీయ శ్రేణి

443 445 450 457 459 460
461 465 471 472 473 477
484 486 492 502 505 507
508 509 511 515 518 519
521 522

రేడియో ఇంజనీరింగ్

ప్రథమ శ్రేణి

535 543 544

ద్వితీయ శ్రేణి

529 530 531 532 540 541
542 545 551

సెరామిక్స్ (పోర్సిలిన్ మరియు ఫ్రాక్టరీస్)

ప్రథమ శ్రేణి

560 మాత్రమే

ద్వితీయ శ్రేణి

556 557 558 559

సిరామిక్స్ (గ్లాస్ మరియు ఎనామిల్)

ద్వితీయ శ్రేణి

561 563 564 565 566 567
568

ఆటో మొబైల్ ఇంజనీరింగ్ పరీక్ష ఫలితాలు త్వరలో ప్రకటించ బడు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255

20.6.1958 శుక్రవారం

బంగారుతీగలు బి॥	70-0-0	71-0-0
సన్నబియ్యంకొ॥	65-0-0	70-0-0
దొడ్డు బి॥	50-0-0	56-0-0
బి॥ అక్కుల్లు	58-0-0	62-0-0
19 నెంబరు	56-0-0	60-10-0
24 నెంబరు బి॥	65-8-0	66-0-0
కుసుమ బి॥	62-0-0	—
ఢిల్లీలోగాలు బి॥	69-0-0	69-8-0
కె 12 బియ్యం	62-0-0	62-8-0
తొన్నలు-తెల్లవి	39-12-0	42-0-0
,, చప్టి	39-8-0	40-8-0
పసుపు	48-0-0	54-0-0
కందులు	54-0-0	56-0-0
ఎర్రకందులు చి॥	50-8-0	51-0-0
పెసలు	68-0-0	71-0-0
మినుములు	58-0-0	60-0-0
శనగలు	46-0-0	46-8-0
ఉలవలు	38-8-0	—
తెల్లము	37-0-0	43-0-0
మిర్చి	130-0-0	150-0-0
గుంటూరుమిర్చి	70-0-0	100-0-0
చింతపండు	50-0-0	58-8-0
ఉల్లిగడ్డ	12-0-0	18-0-0
కుసుమలు	46-4-0	46-8-0
నువ్వులు	100-0-0	115-0-0
గోధుమలు	64-0-0	68-0-0
ఇలాతిపలుకు చి॥	56-0-0	62-0-0
ఇలాతిపలుకు పె॥	86-0-0	87-0-0
అమిదాలు	59-0-0	60-0-0
పట్టిగింజలు	34-0-0	—

సోవియట్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

మాస్కో, జూన్ 18

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం రెండు రోజుల పాటు సమావేశమై వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు కొని రావాలని నిశ్చయించినది.

కొత్త మార్పుల ఫలితంగా, పండించబడిన ధాన్యంలో కొంతభాగం నిర్బంధంగా ప్రభుత్వానికి అప్పగింత పెట్టవలసిన అవసరం లేదు. పూర్వం నుంచి అమలులో ఉన్న ధరల విధానం మారి, దాని స్థానే కొత్త విధానం ప్రవేశ పెట్టబడుతుంది.

ఈ విప్లవాత్మక మార్పులను కొనసాగటంలో పార్టీ ప్రభుత్వాలు రెండిటికీ అధిపతి అయిన శ్రీ కృశ్చేవ్ సంకల్పమిది. వ్యవసాయ రంగంలో పని చేస్తున్న 180 మిలియన్ కార్మికులు కష్టించి అధికాహారోత్పత్తి సాధించడం, తత్ఫలితంగా అమెరికా తదితర పశ్చిమ రాజ్యాల ఆహార ప్రమాణాలను అధిగమించటం.

రేడియో

ఆదివారం, జూన్ 22, 1958

హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్: కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 భక్తిమకరంద్ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అమరవాణి 8-45 భగీరథ్ శర్మ, బృందము: భజన 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ) 9-45 నేటి వినోదకార్యక్రమము 10-15 ప్రణాళిక ప్రగతి (సవిరామ) 10-20 గీతావళి. ఆర్. హనుమంతరావు 10-30 జయలక్ష్మి సంతానం 11-00 తెలుగారిబాయ్: రాగ్ శుద్ధసారంగ్ 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 12-50 మరాఠీలో వార్తలు 1-00 మరాఠీలో కార్యక్రమము 1-45 పణుపు 1-50 తెలుగున వార్తలు 2-00 సుగమ సంగీతము 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 తెలుగు కుళ్ళలో పరిశోధనల ఉత్తరాలకు జవాబులు 7-40 సుగమ సంగీతము 8-00 ఎస్. పి. ఆర్ విఠల్ రావు 8-30 మేటర్స్ ఆఫ్ మూ మెన్ట్స్ (ప్రసంగం) 8-45 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 రసమయి 9-35 గీతావళి 10-00 జయలక్ష్మి సంతానం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రార్థన తరంగిణి 6-50 భక్తి రంజని 7-00 తెలుగువార్తలు 7-15 సంగీతపు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అమరవాణి 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఆకాశవాణి వాద్యబృందము 1-30 శాస్త్రీయగాత సంగీతము 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 ఆకాశవాణి రికార్డులు 2-20 బాలవినోదం 3-00 అధికారి 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కథయ కుళ్ళలో పరిశోధనల ఉత్తరాలకు జవాబులు 7-40 సుగమ సంగీతము 8-00 ఎస్. పి. ఆర్ విఠల్ రావు 8-30 మేటర్స్ ఆఫ్ మూ మెన్ట్స్ 8-45 మన్నార్ గుడి కె. సావిత్రి అమ్మాళ్ గోటువాద్యం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 సుగమ సంగీతము 9-30 రసమయి 9-45 గీతిప్రియ మోహినీ (రూపకము) 10-00 ఎస్ పి ఆర్ విఠల్ రావు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మరాటీ పట్టు	65-0-0	
కంగుపప్పు పె॥	68-0-0	70-0-0
కంగుపప్పు చి॥	60-0-0	65-0-0
మినప పప్పు	72-0-0	75-0-0
పెసర పప్పు	80-0-0	90-0-0
శనగ పప్పు	51-0-0	56-0-0
సిరశనగపప్పు	69-0-0	76-0-0
లంక పప్పు	51-0-0	52-0-0
ధనియాలు	56-4-0	60-0-0
యిలాతి కాయ	58-0-0	60-0-0

భారత దేశంలో సాంకేతిక సిబ్బంది

న్యూఢిల్లీ, జూన్ 19

ప్రణాళికా సమితితోనూ, దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన సిబ్బంది శాఖ డైరెక్టరు కార్యాలయంతోనూ సంప్రదించిన మీదట వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనాసంస్థ రూపొందిస్తున్న జాతీయ రిజిస్టరు యీ మధ్య పునర్వ్యవస్థీకరించబడింది. ఆ రిజిస్టరులో మరికొన్ని వివరాలను చేర్చడానికి అవకాశం కల్పించబడింది. ఇందుకై ప్రత్యేకంగా కొత్త పద్ధతిలో కార్డులు ముద్రించ బడుతున్నాయి. ఈ కార్డులను వాడుకచేయడంవల్ల సిబ్బంది వర్గీకరించడంసులభ మవుతుంది పైగా కావలసిన సమాచారం తొందరగా తెలుస్తుంది.

భారత దేశంలో సాంకేతిక రంగంలో పట్టభద్రులూ, డిప్లొమాచార్యులూ లేదా అంతకంటె ఉన్నతశిక్షణ పొందిన వారిలో యిప్పుడు రిజిస్టరు చేసుకోగోరే అభ్యర్థుల సంఖ్య దాదాపు ఒక లక్ష ఇరవై వేలు ఉంటుందని అంచనా ఈ సంఖ్య చాలా అధికం కావడంవల్ల వారిని రిజిస్టరు చేసేందుకుగాను కార్డులను క్రింద పేర్కొన్న పోట్లకు పంపాలని నిర్ణయించ బడింది.

1 ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజి కార్యాలయాలు. (వీటిసంఖ్య దాదాపు 200)

2. వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సంస్థ అధ్వర్యం క్రింద పనిచేస్తున్న జాతీయ పరిశోధనాలయాలు

3. జమ్మూ-కాశ్మీరు, అస్సాం, బీహారు, కేరళ, బొంబాయి, మైసూరు, పంజాబు, పశ్చిమబెంగాలు రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషను కార్యాలయాలు.

పైన పేర్కొన్న కేంద్రాలలో అభ్యర్థులను పూర్తిచేసి వాటిని ఆ కేంద్రాలకే ఇవ్వవచ్చును లేదా సూటిగా క్రింద చిరునామాకే పంపవచ్చును.

నేషనల్ రిజిస్టర్, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సంస్థ, ఓల్డుమిల్ రోడ్డు, న్యూఢిల్లీ.

విదేశాలలో శిక్షణ పొందిన భారత విజ్ఞానుల, సాంకేతిక శాస్త్రజ్ఞుల సమాచారాన్ని సేకరించేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించబడుతోంది వారి కోసం ప్రత్యేకంగా మరొక రిజిస్టరు ఏర్పాటు చేయబడింది.

మీకు తెలియునా?

భారతదేశంలో కాఫీ పంట

మద్రాసు, జూన్ 18

భారతదేశంలో ప్రస్తుతం 2,54,000 ఎకరాల విస్తీర్ణంలో కాఫీ పంట చేయబడింది.

గత కొద్ది సంవత్సరాల నుంచి దేశంలో కాఫీగింజలు ఉత్పత్తి క్రమేపీ హెచ్చుతోంది, 1956-57వ సంవత్సరంలో దేశంలో 88,765 టన్నుల కాఫీగింజలు ఉత్పత్తి అయ్యాయి. ఆ తరువాత ఉత్పత్తి 1957-58 నాటి ఉత్పత్తి సూటికి 65వంతులు ఎక్కువ 1957-58వ సంవత్సరంలో కాఫీగింజల ఉత్పత్తి 87వేల టన్నులకు పెరుగుతుందని అంచనా వేయబడుతోంది.

1956-57 సంవత్సరపు గణాంకాలలో వేల టన్నుల కాఫీగింజలు విదేశాలకు అనుమతి చేయబడ్డాయి అదే సంవత్సరంలో 725 టన్నుల కాఫీగింజలు సోవియట్ రష్యాకు, 800 టన్నుల కాఫీగింజలు తూర్పుజర్మనీకి ప్రభుత్వ వ్యాపార సంస్థ ద్వారా విక్రయించ బడ్డాయి

దేశంలో కాఫీ వాడకం కూడా హెచ్చుతోంది. అందువల్ల కాఫీతోటలను కొత్తగా వేసి విస్తీర్ణాన్ని పెంచివేయడానికి అనువైన ప్రాంతాలను గురించి సర్వే జరిపే కార్యక్రమం గత నవంబరు నెలలో పూర్తి అయింది.

కాఫీ గింజల అధికాహారోత్పత్తి సాధించడానికి కేంద్ర కాఫీ సంస్థ రూపొందించిన పంచవర్ష ప్రణాళికలు 1956 అక్టోబరు నెలలో ప్రారంభించబడింది బెంగళూరులోని కాఫీ పంట పరిశోధనా కేంద్రంలో "భూసార పరీక్షా శాల"ను నెలకొల్పి అమన్న భారత వ్యవసాయపరిశోధనా సంస్థ సంకల్పాన్ని కేంద్ర కాఫీ సంస్థ ఆమోదించింది.

—

న్యూఢిల్లీ, జూన్ 18

1957 అక్టోబరులో 822 ప్రభుత్వ యోగ విద్యుత్సరఫరా సంస్థలు 9123 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తును ఉత్పత్తి చేశాయి. అందులో 7818 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తు వాడకం దార్లకు విక్రయించడం అయింది. 1957 సెప్టెంబరులో 9226 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తు ఉత్పత్తి అయింది.

వెసులుబాటుకు, సమర్థంగా పనిచేయడానికి వీలైన నిర్మాణం

ప్రభాత్ ప్రెషర్ మాంటిల్ స్టోవ్లు, కిరోసిన్ లాంప్‌లు, గ్యాస్ లైటు లాంప్‌లు, గ్యాస్ వత్తులు ఇండియాలో అన్నింటికంటె ముందుగా 1928 లో తయారు చేయబడినవి....

వీటిని తర్వాత వీటిని అనుసరించిన అభివృద్ధికి నేడు కూడా అవి శ్రేష్ఠతరమైనవి....

ప్రభాత్ ప్రొడక్ట్స్

"ఇండియాలో మొదటివి, ఇప్పటికీ శ్రేష్ఠమైనవి"

ప్రభాత్ (స్టోవ్ & లాంప్) ప్రొడక్ట్స్ కం. ప్రైవేట్ లిమి.
నోబుల్ చేంబర్స్, పార్టీషన్ స్ట్రీట్, కలకత్తా, లండన్

1వ వ సంయుక్త రోజు
బి. ఎస్. ఎస్. పొడక్షన్స్ వారి

చెంచు లక్ష్మి

నటీనటులు: నాగేశ్వరరావు, అంజలీదేవి, రంగారావు, రేలంగి

రీగల్ హైదరాబాద్
నవయుగ రిలీజ్

(Cima)

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

వీరప్రతాప్

శివాజీగణేశన్, పద్మిని, కన్నాంబ, నంబియార్, తంగవేలు
రాగిణి, హెలెన్

దర్శకత్వం: టి. ప్రకాశ్ రావ్

రాహత్ మహల్ ముషీరాబాద్ — రాజరాజేశ్వరి వరంగల్

రంజిత్—రాయచూర్

ఆటల సమయాలు. 2-30, 6-00, 9-30

(Trupix) —నవయుగ రిలీజ్—

4 వ సంయుక్తవారం!

కమ్మని సంగీతం, కనులపండుగైన నృత్యాలతో
సింధూర్ ఫౌండేషన్ చిత్రం.....

శ్రీరాజరాజేశ్వరి
ఫిలింకంపెనీవారి

శ్రీకృష్ణమాయ (నారద సంసారం)

నటీనటులు: నాగేశ్వరరావు, జమున, సూర్యకళ, రఘురామయ్య, కుటుంబరావు, మాలతి, సూర్యకాంతం.....

అజంతా సికింద్రాబాద్ — కమల్ హైదరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

రామా వరంగల్

—చక్రమియా రిలీజ్—

(Trupix)

విజయవంతమైన 5వ సంయుక్తవారం!
ఈ సంవత్సరపు అత్యుత్తమ వినోదాత్మక చిత్రం

సిరోలైట్ ఫిల్మ్స్ వారి

చాల్ బాజ్

నయా దౌర్, బైరాగ్, కె. ఎన్. సింగ్, ఆశి, మన్ము, డేవిడ్, భగవాన్ ఇత్యాదులు

దర్శకుడు నానాభాయ్ భట్ — సంగీతం చిత్రగుప్త

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 8-30, 6-30, 9-30

(Trupix) — విజయ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!



లక్ష్మీప్రొడక్షన్స్ వారి

ఇలవేలుపు

సాగర్ - హైదరాబాద్
నేడు 3 ఆటలు: 2-30, 6-00 9-30

(Cima) — పూర్ణా రిలీజ్ —

గ్రీకులకు, తురుష్కులకు ప్రత్యేక శాసనసభలు

(2వ పేజీ తరువాయి)

గు లక్షల మంది ఉన్నారు. టర్కులు ఒక లక్ష మంది ఉన్నారు. సైప్రస్‌ను విభాగించాలని టర్కులు కోరుతున్నారు. తమ్ము గ్రీసులో కలిపి వేయాలని గ్రీకులు కోరుతున్నారు.

గ్రీకుల తిరస్కృతి

ఏథెన్స్, జూన్, 19

సైప్రస్ వివాద పరిష్కారానికి బ్రిటన్ ప్రతిపాదించిన సప్తవర్ష ప్రణాళిక తమకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని గ్రీస్ తిరస్కరించింది.

టర్కీ నిరాకరణ

త్రైపాక్షిక సభకే అనుకూల్యం

ఇస్తాంబుల్, జూన్ 18

సైప్రస్ సమస్యా పరిష్కారానికి బ్రిటన్ వారి పథకం ప్రకటించి బడినప్పటికీ బ్రిటన్, టర్కీ, గ్రీసుల మధ్య ఒక త్రైపాక్షిక సభ జరగాలనే సూచనను టర్కీ ఇంకా అభిమానిస్తున్నదని టర్కిష్ వైదేశిక శాఖ ప్రతినిధి ఒకడు ఈ రోజున అంకారాలో తెలిపాడు.

హెరాల్డు మాక్మిలన్ పార్లమెంటులో ప్రకటించిన ఈ పథకంపై ఇప్పుడే వ్యాఖ్యానించ వీలులేదని ఆతడు అన్నాడు. ఈ పథకం వ్యాఖ్యానించినప్పటికీ దాన్ని టర్కీ నిరాకరించకని టర్కిష్ వైదేశిక శాఖకు పన్నిహితులైన వారి ద్వారా తెలుస్తున్నది

అన్యవరిగ్రాహిత్రైపాక్షిక సభను జరిపినప్పటికీ మీరు దానికి హాజరుకావడానికి ప్రధాని అడ్నాన్ మెండరెస్ సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించగా ఆ పథకం నిర్ణయించబడిన స్థాయిలో ఈ విషయం ఆధారపడి ఉంటుందని వైదేశిక శాఖ ప్రతినిధి సమాధానం చెప్పారు.

అభిప్రాయవేదికి

(2వ పేజీ తరువాయి)

కూడిన విషయం. కాజీపేటలో విడగొట్టే పెట్టెకు "కాజీపేట" అనియు, యేస్టేషన్లో విడగొట్టే పెట్టెలకు ఆయా స్టేషన్ పేర్లు వ్రాయుట మంచిది మొత్తము రైలు అంతకు ఒకపెట్టె మీద 'హైదరాబాదు' అని వ్రాయుటకే ప్రయాణీకులు మొగపోవుచున్నారు. తదుపరి భాదలకు లోనగుచున్నారు.

అందుచే హైదరాబాదు వరకువచ్చే పెట్టెల సంఖ్య పెంచుట, 300 మైళ్ళు గాని అంతకంటే ఎక్కువగాని ప్రయాణము చేసేవారికి ప్రత్యేకముగ పెట్టెలు వేయుట యీ రెండుపనులు జరిగిన యెడల మూడవ తరగతి ప్రయాణీకులకు చాల సౌకర్యముగ నుండును.

యర్రమిల్లి రామారావు,
హైదరాబాదు.

పత్రికా రచయితల వేతనాలు

నెల రోజులలోగా తమ అభిప్రాయాలు తెలుపవలసిందని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 18

రాష్ట్రపతి ఇటీవల జారీ చేసిన ఉత్తరవు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రతిత్ర రచయితల వేతనాలను నిర్ణయించడానికి వీలుగా వార్తా ప్రతికా సంస్థలూ పత్రికా రచయితలూ, లేదా వారు తరఫూ సూచనలు చేయగలరని కుంకా ఆయా సూచనలనూ, లేదా విజ్ఞప్తులనూ సెప్టెంబర్లోగా అంటే 1958 జూలై 1వ తేదీలోగా ప్రభుత్వం చిరునామాకు పంపుకోవాలని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ నేడొక అధికార ప్రకటన చేసింది.

"పత్రికా రచయితల వేతన నిర్ణాయక సంఘం కార్యదర్శి, రూమ్ నెం 102, న్యాయ మంత్రిత్వ శాఖ, నార్త్ బ్లాకు, కేంద్ర సెక్రటేరియట్ న్యూఢిల్లీ"

ఈ విజ్ఞప్తులను వ్రాత మూలకంగా పంపాలి ఆ విజ్ఞప్తులలో క్రింది అంశాలు చేర్చిన బడాలి

1. వేతన నిర్ణాయక సంఘం చేసిన నిర్ణయాలు పై వాటికి అత్యంతరపరిణామాలు ఉంటే అందుకు గల నిర్దిష్ట కారణాలు.

2 యజమాని ఆర్థిక స్తోమత దృష్ట్యా, తమ అభిప్రాయం ప్రకారం పత్రికా రచయితలకు ఎంత జీతం సబబుగా ఉంటుంది.

3, వేతన నిర్ణాయక సంఘం నిర్ణయాలకు ఏవైనా మార్పులూ, సవరణలూ చేయవలసి ఉంటే వాటి వివరణ అందుకు కారణాలు.

ఈవాళ వెలువడిన భారత ప్రభుత్వ అసాధారణ గెజెటులో యీ ప్రకటన ప్రచురించబడింది.

ఎలకుర్తిలో గ్రంథాలయ స్థాపన

ఎలకుర్తి, జూన్ 19

గత 18వ తేదీన వరంగల్ జిల్లా ఎలకుర్తి (హనేత) గ్రామంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. రామచంద్రయ్యగారు శ్రీ మార్కండేయ గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు.

ప్రథమమున జాతీయ గీతాలాపనానంతరం శ్రీ పి. హెచ్. కె. శాస్త్రిగారు జాతీయ పతాక ప్రతిష్ఠానోత్సవం జరిపారు.

గ్రంథాలయ ప్రారంభోత్సవానంతరం శ్రీ ఏ శంకరయ్యగారి అధ్యక్షతన గ్రంథాలయ పర్యవసత్య సమావేశం జరిగింది. ఆ సభలో గ్రంథాలయ అవసరాన్ని గూర్చి, ఉద్దేశాలను గూర్చి శ్రీ చేరాటుగారు, శ్రీ ఎన్. శంకరరావు, శ్రీ ఎమ్. రామయ్య, శ్రీ ఎన్. వీరమల్లు, శ్రీ కె జనార్దన్ గారలు ఉపన్యాసాలు చేశారు

ద్రవ్య రూపంగాను, పుస్తక రూపంగాను సహాయం చేయాలని ప్రభుత్వాన్ని అర్థించే తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

శ్రీ చిందం కనకయ్యశాస్త్రిగారి ధన్యవాదాలతో సభ సమాప్తమైంది

నర్సంపేటలో ఆదర్శ చేనేత కేంద్రం స్థాపన

ఎలకుర్తి (హనేత), జూన్ 17

జూన్ 14వ తేదీన ఎలకుర్తి (హనేత) చేనేత సహకార సంఘయాజమాన్యాన నర్సంపేటలో మోడల్ సెంటర్, వస్త్రోత్పత్తి శాఖ ప్రారంభించబడింది.

ఉదయం 9 గంటలకు జాతీయ గీతాలాపనానంతరం ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు (వరంగల్) శ్రీ జయచంద్రుడు జరిపే సహకార ఎకాడమీ ప్రతిష్ఠానోత్సవం జరుపబడింది. నర్సంపేట గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కలపాటి వెంకటేశ్వరరావుగారు జాతీయ పతాకా ప్రతిష్ఠానోత్సవ జరిపారు.

తరువాత శ్రీ జయచంద్రుడుగారు మోడల్ సెంటర్ ప్రారంభోత్సవం జరిపారు. నర్సంపేట తహసీలుదారుగారు అధ్యక్షతను ప్రారంభోత్సవ సభ ప్రారంభమైంది. నర్సంపేట నాయకు తహసీలు దారుగారు వరంగల్ హోల్ బ్లూమ్ ఇన్ స్పెక్టరు, నర్సంపేట బ్లాక్ డెవలప్ మెంటు ఇన్ స్పెక్టరుగారు, వరంగల్ జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. కె శాస్త్రిగారు నర్సంపేట తాలూకా వెనుకబడిన తరగతుల సంఘ కార్యదర్శి శ్రీ పి. కట్టయ్యగారు, సంఘ సభ్యులు శ్రీ ఎన్. వీరమల్లుగారు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె కట్టయ్యగారు, ఇంకా చాలామంది కార్యకర్తలూ చేనేత పరిశ్రమను గూర్చి మోడల్ సెంటర్ ప్రాముఖ్యమును గూర్చి ఉపన్యసించారు.

తరువాత ఈ సంఘ పక్షమున సంఘ సభ్యులైన మాల చేనేత పారిశ్రామికులకు శ్రీ జయచంద్రగారు చేనేత పరికరాలన్నిటితోనూ వదిప్లేషటిక్ మగ్గాలను పంచిపెట్టారు. శ్రీ చందం కనకయ్య శాస్త్రిగారి ధన్యవాదాలతో సభ సమాప్తమైంది.

సాయంకాలం శ్రీ జి. లక్ష్మయ్యగారి బుర్రకథా దళంవారు బుర్రకథ చెప్పారు.

వాతావరణం

హైదరాబాద్, జూన్ 20

తెలంగాణా ప్రాంతంలో స్థానికంగా ఉరుములు మెరుపులతో జల్లులు పడినవి. మిగతా ప్రాంతంలో వాతావరణం పొడిగా ఉన్నది. రామగుండంలో 2 సెంటిమీటర్లు, హనుమకొండలో అర సెంటిమీటర్ వర్షం పడినది. అవేమంచి పట్టణాలలో అత్యధిక ఉష్ణోగ్రత 42 డిగ్రీలు సెంటిగ్రేడ్ రికార్డ్ చేయబడినది

రేపు సాయంత్రం వరకు వాతావరణ సూచన:

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ లోనూ, తెలంగాణా లోనూ అక్కడక్కడ జల్లులు పడవచ్చు. జంట నగరాలలో ఆకాశం మేఘావృతమై ఉండి, అడపాదడపా జల్లులు పడవచ్చు ఉష్ణోగ్రతలో తీవ్రమైన గాడ్పులు కూడా వీచవచ్చును.

వ్యవసాయదారులకు వాతావరణ సూచన:

తెలంగాణా జిల్లాలన్నిటిలోనూ విశాఖపట్టణం, తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లా, కోస్తా ఆంధ్రప్రదేశ్ లోనూ అక్కడక్కడ ఉరుములు మెరుపులతో జల్లులు పడతవి.

గత 24 గంటలలో ఉష్ణోగ్రత వివరాలు

గరిష్ఠ ఉష్ణోగ్రత: 98 డిగ్రీలు
కనిష్ఠ ఉష్ణోగ్రత: 77 డిగ్రీలు
ఉదయం 8-30 గంటలకు ఉష్ణోగ్రత: 82 డిగ్రీలు.

లెబనాన్‌లోని బ్రిటిష్ దేశీయులు

స్వదేశం వెళ్ళటానికి అనుమతి

లండన్, జూన్ 19

లెబనాన్‌లో ఉన్న బ్రిటిష్ స్త్రీలు, పిల్లలు స్వదేశానికి వెళ్ళదలచుకొన్నట్లయితే అందుకు అభ్యంతరం లేదనీ, అలా వారు వెళ్ళవచ్చుననీ బీరుట్‌లోని బ్రిటిష్ దౌత్య కార్యాలయం ప్రకటించినదనీ ఇక్కడ విదేశాంగ శాఖ వెల్లడించింది.

లెబనాన్‌లోని దౌత్య కార్యాలయం పిల్లలందరి రూపా ఈసలహా పత్రిస్తుంది. బ్రిటిష్ దేశీయులు లెబనాన్ విడిచి వెళ్ళటానికి ఏర్పాట్లు చేయబడలేదు. వారి శ్రేయస్సుల బాధ్యతకి సంబంధించి అయిన వ్యాఖ్యానించటానికి నిరాకరించారు. విదేశీయుల బాధ్యతను తీసుకొనటం ఫలితంగా సమితి పరిశీలనలను ఏర్పాటు వచ్చుందని మాత్రం తయనఅన్నారు.

బెరూసలెం, జూన్ 20

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్ షెల్డ్ ఇజ్రాయిల్ ప్రధాని డేవిడ్ బెన్ గురియన్‌తో సమస్యలను రేపు ఇక్కడి రానున్నారు

శ్రీ బి. డి విశాల్ పిట్టీ అప్పీలు

హైకోర్టులో జె. వి. పడాన శ్రీ రాఘవన్ వాదం

హైదరాబాద్, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన సామాన్య ఎన్నికలలో బేగంబజారు రిజర్వుడ్ నియోజక వర్గం నుంచి తాను దాఖలు చేసిన నామినేషన్ కాగితాన్ని రిటర్నింగ్ ఆఫీసరు నిరాకరించడం అక్రమమని చెప్పుతూ శ్రీ బి. డి విశాల్ పిట్టీ హైకోర్టులో దాఖలు చేసిన అప్పీల్ విచారణ త్వరలో సమాప్తమైంది

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శేషాచలపతి గారలతో కూడిన డివిజనల్ బెంచి ఈ కేసును విచారించింది.

(శ్రీ) పిట్టీ సమితి కుటుంబంలోనివాడనే కారణాన, నిజాంసుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ పదవిలో ఉన్నాడనే కారణాన శ్రీ పిట్టి నామినేషన్ కాగితం నిరాకరించబడింది ఈ నిరాకరణ ఫలితంగా ఇప్పుడు జరిగేషన్ విద్యుత్ శక్తి శాఖ మంత్రిగా ఉన్న శ్రీ జె. వి. నరసింగరావుగారు ఎన్నికైనట్లు ప్రకటించబడిందని పాఠకులకు తెలిసే ఉన్నది.

ఈ రోజున డివిజనల్ బెంచియెదుట అపీల్‌దారు (శ్రీ) పిట్టీ న్యాయవాది, సుప్రీంకోర్టు అడ్వొకేటు శ్రీ ఎమ్. కె నంబియార్ వాదం పూర్తి అవ తరువాత ప్రతివాది (శ్రీ) జె. వి. నరసింగరావు పక్షాన మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ ఎన్. ఎస్ రాఘవన్ వాదించారు.

రిటర్నింగ్ ఆఫీసరు యెదుట తెలుపబడని కారణాలు ఎలెక్షన్ ట్రిబ్యూనల్‌కు తెలుపవచ్చునని, వాటిని ట్రిబ్యూనల్ విచారించవచ్చునని శ్రీ రాఘవన్ వాదించారు ఎందువల్లననగా శాసన సభాసభ్యత్వం పవిత్రతవీధి శాసనసభకు ఎన్నుకొనబడే ఆతడు ఎట్టి అనర్హతా లేనివాడై ఉండాలి. ఈ అనర్హతలు రిటర్నింగ్ ఆఫీసరుకు తెలుపబడినా, తెలుపబడక పోయినా, సందేహాలన్నీ నిర్వర్తించడమూ, నిజంకనుక్కోడమూ ఎలక్షన్ ట్రిబ్యూనల్ విధి ఈవిషయం పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులకు మాత్రమే సంబంధించిందికాదు. యీ యాభవన్నంది ప్రజలకు సంబంధించినది అని శ్రీ రాఘవన్ చెప్పుతూ, ఈ అంశాలు, కారణాలు రిటర్నింగ్ ఆఫీసరు యెదుట లేవదీయబడినవనీ, అవి అదనపు కారణాలనివాదించవీలులేదనీ అన్నారు

ప్రభుత్వంతో శ్రీ పిట్టీ చేసుకొన్న కంట్రాక్టుల విషయమై శ్రీ రాఘవన్ ప్రస్తావిస్తూ తాను పిట్టీమాలనీ, కంపెనీనుంచి నిరమించుకొన్నానని అప్పీలుదారు చెప్పినమాటను అంగీకరించవీలులేదనీ, ఇందుకు సంబంధించిన సాక్ష్యం కల్పితమనీ శ్రీ రాఘవన్ అన్నారు. నామినేషన్ దాఖలుచేసే కాలానికి చాలాకాలం పూర్వమే ప్రభుత్వంనుంచి శ్రీ పిట్టీకి కొంతద్రవ్యం రావలసిఉందిదనే విషయం అంగీకరించ బడిందనీ ప్రభుత్వంతో పిట్టీకి కంట్రాక్టులేమీ లేవనే వాదాన్ని ఋజువు చేయడానికి పత్రాలేమీ లేవని శ్రీ రాఘవన్ అన్నారు పెరిల్స్ సర్జిల్స్‌తో చేసుకొన్న కంట్రాక్టుగూడా ఇట్టిదేనని అన్నారు. ఈసంస్థ మేనేజింగ్ ఏజంట్లయిన బిన్నీ లాల్ అండ్ సన్స్‌లో భాగస్వామ్యాన్ని అప్పీలుదారువదలుకొన్నాడనేవాదము నిలవజాలదని వాదించారు. ఏ విధంగా జూచినా శ్రీ పిట్టీ నామినేషన్ కాగితాన్ని నిరాకరించడం సక్రమమేనని అన్నారు.

డివిజనల్ బెంచివారు తీర్పును అపి ఉంచారు.

సుప్రీం కోర్టుఅడ్వొకేటు శ్రీ ఎం కె నంబియారు, శ్రీ వి. కె వైద్య, శ్రీ బి సి లెయిన్ గారల సహాయంతో అప్పీలు దారుని పక్షాన వాదించారు ప్రతివాది పక్షాన వాదించిన మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ ఎన్ రాఘవన్ గారికి శ్రీయుతులు కె. మాధవరెడ్డి శేషుగారలు తోడ్పడ్డారు.

క్రమశిక్షణ చర్యల ట్రిబ్యునల్

హైదరాబాద్, జూన్ 20

1953 సం. పు. ఆంధ్ర సివిల్ సర్వీసులు క్రమశిక్షణ చట్టం ట్రిబ్యునల్ నిబంధనలోని '3 ఎ' నిబంధన ప్రకారం ట్రిబ్యునల్ జిల్లా మరియు సెషన్సు జడ్జి హోదాగల న్యాయాధిపతి వుంటాడు. అవసరమైన యెడల అదనపు జడ్జీలను నియమించుటకు వీలుగా ఒకరు లేక ఎక్కువ సభ్యులను నియమించుటకు వీలుండునట్లుగా నిబంధనలు మార్చబడినవి. ట్రిబ్యునల్ ఇద్దరు లేక ఇంకా ఎక్కువ మంది సభ్యులుంటే అధ్యక్షుడు నిర్ణయించే విధంగా సభ్యులందరు కలసి గాని, లేక ఒక సభ్యుని చేతగాని కేసు విచారించబడుతుంది. సభ్యులందరు కలసి విచారించునప్పుడు అధ్యక్షుడు నిర్ణయించిన సభ్యుడు సాక్ష్యం గైకొంటాడు.

Printed and Published by Srimati Seeta Yudivir at Vir Milap Press, Mukarram Jahi Road, Hyderabad Editor K. S. Subrahmanyam

నిజాంకాలేజీ సంస్కృత శాఖ మూసివేత?

విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, జూన్ 19

నిజాంకాలేజీ సంస్కృత శాఖను మూసివేస్తారనే వార్త సంస్కృత విద్యాప్రియులగు విద్యార్థులకు ఆందోళన కలిగిస్తున్నది.

నిజాంకాలేజీలో ఇప్పుడు పాఠ్య విషయమైన సంస్కృతంవిద్యార్థుల ఆదరణ పొందింది కళాశాలకు ఒక సంస్కృత సంఘం ఉన్నది దాని ఆధ్వర్యాన ఒక కవితా పత్రిక గూడా ప్రకటించబడుతున్నది సంస్కృత విద్యను పోషించి, రక్షించాలనే విషయమై అందరూ ఆశీకవిస్తున్న ఈ సమయమున నిజాంకాలేజీవంటి ప్రముఖ విద్యాసంస్థలో సంస్కృతశాఖను తీసివేయడం అసంగతంగా ఉన్నదని అంటున్నారు.

ఈ సూచనను విరమించేటట్లు చూడడానికీ, సంస్కృత విద్యావ్యాపనకు ప్రోత్సాహం లభించేటట్లు చూడడానికీ విద్యార్థుల బాయకార వర్గ మొకటి విద్యాశాఖ మంత్రిని దర్శిస్తుందని తెలుస్తున్నది.

కరాచీలో కార్మికులపై కాల్పులు

ఐదుగురు మృతి

కరాచీ, జూన్ 20

కరాచీ పోలీసులు ఈ రోజున కార్మికుల గుంపుపై కాల్పులు జరుపగా ఐదుగురు మరణించారు ఏడుగురికి గాయాలు తగిలాయి.

ఈ కార్మికులు ఎక్కువ వేతనాలు కోరారు.

ఢిల్లీలో వడదెబ్బ తగిలి 12 మంది మరణం

న్యూఢిల్లీ, జూన్ 19

వడగాడ్పుల ఫలితంగా, ఒక స్త్రీతో సహా ఇక్కడ నిన్న ఐదుగురు మరణించారు. వీరిలో ఇద్దరు హాస్పిటల్‌లోనూ, ముగ్గురు రోడ్డు ప్రక్కన మరణించారు. మూడు రోజుల క్రితం ప్రారంభమైన వడగాడ్పుల ఫలితంగా, నిన్న మరణించినవారితో సహా మొత్తం 12 మంది మరణించారు.

విషాన్న భోజనం

సంఘటనలు త్రివేండ్రంలో విచారణ సమాప్తం

త్రివేండ్రం, జూన్ 20

కేరళలో విషాన్న భోజనం సంఘటనలపై విచారణ జరుపుతున్న ప్రత్యేక కమీషన్ ఈరోజున ఇక్కడ బహుగురు సాక్షులను విచారించిన తర్వాత ఈ నగరంలో విచారణ పూర్తిచేసింది

బొంబాయి, జూన్ 20

ప్రస్తుతం సమ్మె చేస్తున్న మునిసిపల్ కార్మికుల కార్పొరేషన్ ఇవ్వజూపిన తక్షణ సహాయాన్ని అంగీకరించి సమ్మె విరమించాలని శ్రీ ఎస్. ఎ డాంగే ఎస్. ఎన్ జోషి గారలు ఈ రోజున కోరారు

నేడే చూడండి! నేడే చూడండి!!

పద్మిని పిక్చర్స్‌వారి

బడిపంతులు

తారాగణం: బి. ఆర్. పంతులు, యం. వి. రాజమ్మ, జానకి, సూర్యకుమారి, ఉదయకుమార్, బి. సరోజ, శివాజిగణేశన్

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Bahar) — చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —

శుక్రవారం 27-6-58 న గొప్ప విడుదల!

సిప్పీ ఫిల్మ్స్ వారి

12 గంటలు

(రివైజ్డ్)

నటీనటులు: గురుదత్, వహీదా రెహమాన్, శశికళ, రెహమాన్, తుక్ తుక్, పాల్, జానీవాకర్

దర్శకత్వం: ప్రమోద్ చక్రవర్తి సంగీతం: ఓ. పి. నయ్యర్

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

జయప్రదంగా నడుస్తున్న 6 వ సంయుక్త వారం!

1958 సంవత్సరపు మేటి సంగీత, నృత్యమయ చిత్రం.....

ఆశోక్ పిక్చర్స్ వారి

రాగిణి

అశోక్‌కుమార్, శోభన్ కుమార్, పద్మిని, జమీన్ మొదలగువారు

రచయిత, దర్శకుడు. రాఖన్ సంగీతం: ఓ. పి. నయ్యర్

జమరుద్ మహల్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) — ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ —

కీ॥ శే॥ అమియా చక్రవర్తి సమర్పించు

కర్పూరి

నటీనటులు: ఎ. వి. సుబ్బారావు, బలరాజ్ సాహనీ, కనుబాలమ్మగారు, జమున, కాంత, సుందరాంబ, సి. ఎస్. ఆర్. ఆంజనేయులు, అగా

దర్శకత్వం: కీ॥ శే॥ అమియా చక్రవర్తి, నితిన్ బోస్ సంగీతం: శంకర్ జైకిషన్

పాలెస్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు 12-30, 3-30, 6-30, 9-30 శుక్ర, శని, ఆదివారాలలో 3 ఆటలు 3-30, 6-30, 9-30

పాలెస్ టాకీస్‌లోమాత్రం సోమవారంనుంచి గురువారం వరకు మధ్యాహ్నం 3-30 గంటకు మ్యాటినీ గలదు

22-6-58 నుంచి ప్రకాష్—గుల్బర్గా — కాంప్లిమెంటరీ పాసులు చెల్లనేరవు — పిక్చర్ పాలెస్—నిజామాబాద్

(TRUPIX) — రూపమ్ పిక్చర్స్ —

ప్రకటన

లేబరేటరీ టెక్నీషియన్ కోర్సుకు అభ్యర్థులను ఎన్నుకొనుటకై 1958 జూలై 1వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎన్నికైన అభ్యర్థులకు 14-7-1958 నుండి ఒక విద్యా సంవత్సరకాలం ఉచితంగా శిక్షణ యివ్వబడుతుంది.

యోగ్యతలు:- యింటర్మీడియేట్ సైన్స్‌లో ఉత్తీర్ణత.

వయస్సు:- మే 31వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తికావాలి

ఇంటర్వ్యూ:- సకాలంలో దరఖాస్తులు పంపిన అభ్యర్థులు తమ సొంత ఖర్చులతో హైదరాబాదు, నారాయణగూడాలోని ప్రివెంటివ్ మెడిసిన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టరు కార్యాలయంలో జూలై 7వ తేదీ సోమవారం ఉ. 11 గంటలకు యింటర్వ్యూనకు హాజరు కావాలి యింటర్వ్యూ విషయం ప్రత్యేకంగా తెలియచేయబడదు.

దరఖాస్తులు:- దిగువ పేర్కొన్న పద్ధతిలో తెల్లకాగితం మీద దరఖాస్తులు పంపుకోవచ్చు.

1 దరఖాస్తుదారుని పూర్తిపేరు
2 తండ్రి పేరు
3 ప్రస్తుతపు చిరునామా
4 శాశ్వత చిరునామా
5. జన్మస్థలం, తేదీ
6 15 సంవత్సరాల వయస్సు వచ్చినప్పటినుండి ఏ ఏ ప్రాంతాల పాఠశాలలు, కళాశాలల్లో, ఏ ఏ సంవత్సరాలలో విద్యాభ్యాసం చేసినదీ తెలియజేస్తూ, గడించిన విద్యా యోగ్యతలు

గమనిక

1 దరఖాస్తులు దిగువ నుతరం చేసిన అధికారి చిరునామాకు పంపవలెను.

2 పిల్లలు కులము, పెద్దలు జాతి, లేదా వెనుకబడిన తరగతికి చెందినటు దెల్పుకునే అభ్యర్థి దాంకి యిఱువుగా సర్టిఫికేట్ ఆతపరచాలి.

3. దరఖాస్తుతోపాటు సర్టిఫికేట్లు, సర్టిఫికేట్ల సరియైన నకళ్లు మాత్రమే పంపాలి. అసలు పత్రములు యింటర్వ్యూ సమయంలో చూపాలి.

సర్టిఫికేట్లు:- తిగువ విషయాలపై సర్టిఫికేట్లు జతపరచాలి.

1. వయస్సు, 2 విద్యా యోగ్యతలు, 3 యిద్దరు వ్యక్తులవద్ద నుండి ప్రవర్తన సర్టిఫికేట్లు: వీరిలో ఒకరు అభ్యర్థి చివరిసారి చదివిన విద్యాసంస్థ అధిపతి అయివుండాలి.

సం. డైరెక్టరు
ప్రివెంటివ్ మెడిసిన్ ఇన్స్టిట్యూట్
సెంట్రల్ లేబరేటరీ, హైదరాబాదు.